జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | 12 | మార్చి | 2026 | పేజీలు : 10



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

- సురక్షిత తాగునీటి వినియోగంపై ప్రజలకు అవగాహన అవసరం
- చదువుల్లో ముందుండాలంటే విద్యార్థుల వంద శాతం హాజరు తప్పనిసరి
- చంద్రుగొండ మండల పర్యటనలో జిల్లా కలెక్టర్ అంకిత్



7 లో...

- 2019లో ఒక ఏడాదికి జిల్లా వ్యాప్తంగా నియామకాలు
- సమయం పూర్తయిన రెన్యూవల్ కానీ వైనం
- అధికారులకు తెలియదా?
- జిసిసి, సివిల్ సప్లై అధికారులకు గుర్తు లేదా!
- రెన్యూవల్ కానప్పుడు జీతాలు ఎలా ఇస్తున్నారో?
- కొన్ని చోట్ల అవుట్ సోర్సింగ్ సిబ్బందే రేషన్ షాపులను నడుపుతున్న వైనం
- షాపులు జిసిసి మేనేజర్ పేరుపై ఉంటాయా!
- జిసిసి మేనేజర్ అని ఉండాలంటున్నట్లు సమాచారం
- ఏమైనా అవకతవకలు జరిగితే బాధ్యులెవరు?
- ఉన్నతాధికారులు జర స్పందించరూ!



# జిసిసిలో... అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు కంటిన్యూ ...?

2 లో..

జిసిసిలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు కాలపరిమితి ముగిసిన కానీ ప్రస్తుతానికి కంటిన్యూ చేస్తున్నారనేది పక్కా సమాచారం. 2019లో ఒక ఏడాదికి జిల్లావ్యాప్తంగా సుమారు 43 మంది అవుట్ సోర్సింగ్ సిబ్బందిని నియమించడం జరిగింది. వాస్తవానికి ఏడాది సమయం పూర్తి అయిన తరువాత ఆ అవుట్ సోర్సింగ్ సిబ్బంది రెన్యువల్ అయితేనే వారు పనిచేయాల్సి ఉంటుంది. కానీ అవేమి లేకుండానే ఇప్పటివరకు అవుట్ సోర్సింగ్ సిబ్బంది వారి వారి విధుల్లో కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. అవుట్ సోర్సింగ్ సిబ్బంది నియామకానికి సంబంధించి ఒక ఏడాది పూర్తి అయిన సంగతి సంబంధిత శాఖ అధికారులకు తెలియదా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

● భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రజాజ్యోతి

## ఎస్ఆర్‌డీజీ స్కూల్ విద్యార్థుల...
# గోస పట్టేదెవరికీ..?

- అవమానానికి గురైన విద్యార్థినికి న్యాయం జరిగేనా
- ఆ స్కూల్లో మైనర్ విద్యార్థులు మనస్థాపనికి గురి కావడానికి గల కారణాలేమిటి
- అధిక ఫీజులతో తల్లిదండ్రులపై భారం
- విద్యార్థుల గోస జిల్లా విద్యాశాఖ అధికారులకు పట్టేదేనా..?



**కొత్తగూడెం మార్చి 11 ( ప్రజాజ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలో కొనసాగుతున్న ఎస్ఆర్‌డీజీ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం

మిగతా 7 లో...

# 108 మంది మావోయిస్టుల లొంగుబాటు

- లొంగిపోయిన వారిలో 64 మంది పురుషులు, 44 మంది మహిళలు
- లొంగిపోయిన మావోయిస్టుల పై 3.29 కోట్ల రివార్డు
- మావోయిస్టుల డంప్ స్వాధీనం
- డంప్ నుంచి రూ.3.61 కోట్ల నగదు, 1 కిలో బంగారం, 101 మారణాయుధాలు స్వాధీనం




**చర్ల, మార్చ్ 11:(ప్రజాజ్యోతి):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బస్తర్ డివిజన్‌లో భద్రతా దళాలు పెద్ద విజయాన్ని

మిగతా 8 లో...

- 2019లో ఒక ఏడాదికి జిల్లా వ్యాప్తంగా నియామకాలు
- సమయం పూర్తయిన రెన్యూవల్ కానీ వైనం
- అధికారులకు తెలియదా?
- జిసిసి, సివిల్ సప్లై అధికారులకు గుర్తు లేదా!
- రెన్యూవల్ కానప్పుడు జీతాలు ఎలా ఇస్తున్నారో?
- కొన్ని చోట్ల అవుట్ సోర్సింగ్ సిబ్బందే రేషన్ షాపులను నడుపుతున్న వైనం
- షాపులు జిసిసి మేనేజర్ పేరుపై ఉంటాయా!
- జిసిసి మేనేజర్ అని ఉండాలంటున్నట్లు సమాచారం
- ఏమైనా అవకతవకలు జరిగితే బాధ్యులెవరు?
- ఉన్నతాధికారులు జర స్పందించరూ!




# జిసిసిలో... అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు కంటిన్యూ ...?

**జిసిసిలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు కాలపరిమితి ముగిసిన కానీ ప్రస్తుతానికి కంటిన్యూ చేస్తున్నారనేది పక్కా సమాచారం. 2019లో ఒక ఏడాదికి జిల్లావ్యాప్తంగా సుమారు 43 మంది అవుట్ సోర్సింగ్ సిబ్బందిని నియమించడం జరిగింది. వాస్తవానికి ఏడాది సమయం పూర్తి అయిన తరువాత ఆ అవుట్ సోర్సింగ్ సిబ్బంది రెన్యువల్ అయితేనే వారు పనిచేయాల్సి ఉంటుంది. కానీ అవేమి లేకుండానే ఇప్పటివరకు అవుట్ సోర్సింగ్ సిబ్బంది వారి వారి విధుల్లో కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. అవుట్ సోర్సింగ్ సిబ్బంది నియామకానికి సంబంధించి ఒక ఏడాది పూర్తి అయిన సంగతి సంబంధిత శాఖ అధికారులకు తెలియదా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.**

- భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రజాజ్యోతి

మరి ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా 43 మంది అవుట్ సోర్సింగ్ సిబ్బందిని నియమించినప్పటికీ, ఏడాది సమయం పూర్తయిన విషయం జిసిసి, సివిల్ సప్లై అధికారులకు గుర్తు లేదా లేక కావాలనే మర్చిపోయారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఇందులో జిసిసి, సివిల్ సప్లై శాఖలలో ఎవరి పాత్ర ఏమిటో తెలియాల్సి ఉంది.నిబంధనల ప్రకారం అవుట్ సోర్సింగ్ నియామకాలకు సంబంధించి రెన్యువల్ కానప్పుడు వారికి జీతాలు ఎలా ఇస్తున్నారో తెలియాల్సి ఉంది. జిల్లాలోని భద్రాచలం, మణుగూరు, ఇల్లందు, పాల్వంచ, దమ్మపేటలలోనీ ఐదు జీసీసీ కార్యాలయాల పరిధిలో 2019లో సుమారుగా 43 మంది అవుట్ సోర్సింగ్ సిబ్బందిని నియమించారు. పైగా వీరిని జిసిసి ఉద్యోగులు అనడానికి ఎటువంటి ఆధారాలు లేవనేది తెలుస్తుంది. అంతేకాకుండా జిసిసిలో అవుట్ సోర్సింగ్ వారికి స్థానికంగా ఉంటేనే జిసిసి రేషన్ షాపు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ జిల్లాలో కొన్ని జిసిసి రేషన్ షాపులను స్థానికేతరులకు ఇచ్చినట్టు జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇలా అవుట్ సోర్సింగ్ సిబ్బంది నియామకాలు కొనసాగించాలని ఉత్తర్వులు రాకున్నా కానీ రేషన్ షాపులను నడపడం ఏమిటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. వారు అనధికారికంగా జిసిసి ఉద్యోగులుగా పరిగణించబడతారని అలాంటప్పుడు ఆయా షాపులలో ఏమైనా పొరపాట్లు జరిగితే ఎవరూ బాధ్యత వహిస్తారనేది స్పష్టత రావాల్సి ఉంది. సాధారణంగా జిసిసి కి సంబంధించిన రేషన్ దుకాణం జిసిసి మేనేజర్ అని ఉండడం సర్వసాధారణం. కానీ జిల్లాలో ఓ రేషన్ షాపు ఏకంగా గత కొన్ని రోజుల క్రితం జిసిసి మేనేజర్ గా పనిచేసిన వ్యక్తి పేరు పై ఉండడం ఏమిటో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇలా జిసిసి మేనేజర్ వ్యక్తిగత పేరుపై ఉండడం నిబంధనలకు విరుద్ధం కాదా అని, ఉన్నతాధికారులు ఇప్పటివరకు దానిని సరి చేయకుండా అలానే కొనసాగించడం వెనుక మర్మమేమిటో తెలియాల్సి ఉంది. జిల్లాలోని జిసిసి రేషన్ దుకాణాలలో సమయపాలన పాటించడం లేదని, వారికి ఇష్టానుసారంగా షాపులను తెరవడం జరుగుతుందని పక్కా సమాచారం. ప్రతి రేషన్ దుకాణం ఎన్ని రోజులు తెరచి వినియోగదారులకు సరుకులను సరఫరా చేయాలో కచ్చితంగా నిబంధనలు ఉంటాయని, సాధారణంగా ఒకటి నుండి 15వ తేదీ వరకు రేషన్ దుకాణాలలో రేషన్ అందజేయడం జరుగుతుంది. ఒకవేళ డేట్ ను పొడిగిస్తే తప్పనిసరిగా దుకాణాలను తెరిచి సరుకులను అందజేయాల్సి ఉంటుంది. రేషన్ షాపులకు ప్రతి సోమవారం హాలిడే ఉంటుందనీ, ఆ సెలవును వినియోగించుకుంటే తప్పనిసరిగా 30 రోజులు పని చేయాల్సి ఉంటుందని సమాచారం. అంతేకాకుండా జిసిసి రేషన్ దుకాణాలలో అందుబాటులో లేకుండా సమయపాలన పాటించకపోవడం వల్ల చాలా మంది వినియోగదారులు వేరే రేషన్ దుకాణాల వద్దకు వెళ్లి



Smt. K.Vani, B.A.,
Divisional Manager (FAC)

Girijan Co-Operative Corporation Ltd.,
Bhadrachalam
☎ 08743-233106
e-mail:dmgccbcm1@gmail.com

Rc.No.78/2018-B, Dated: 01.09.2019.

To
The Manager,
GPCS Ltd.,
YELLANDU.

Sir,

Sub:- TSGCC, Bhadrachalam – Engaging services of Salesman/Woman on outsourcing basis – Appointment orders issued by Outsourcing Agency – training completed – Allotted to Societies to work Salesman/Woman - Regarding.

Ref:- 1. Rc.No.B/74/2018, dt. 19.07.2019 of the Project Officer, ITDA, Bhadrahalam.
2. Rc.No.B/74/2018, dt. 01.08.2019 of the Project Officer, ITDA, Bhadrachalam.
3. This office Lr.Rc.No,B/78/2018,dt. 01.08.2019.
4. Offer letter of M/s Guards Management Services, Chunchupally, Kothagudem.
5. This Office Lr.Rc.No.78/2018-B dt. 03.08.2019.

It is to inform that the following candidate have been selected to work as Salesman/woman on outsourcing basis for a period of one year and who completed Training and who submitted Surety Bonds are hereby allotted to the society to entrust the D.R.Depots.

సరుకులను తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. ఇంత జరుగుతున్నా కానీ సంబంధిత జిసిసి, సివిల్ సప్లై అధికారులకు కనిపించడం లేదా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

పైగా అనధికారికంగా డిసిసి రేషన్ షాపులను కొనసాగిస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది రేషన్ దందాకు పాల్పడి 6ఏ కేసులు నమోదు అయితే వాటికి సంబంధించిన జరిమానాలు ఎవరు కడతారని ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. పైగా అవుట్ సోర్సింగ్ సిబ్బంది అక్రమంగా రేషన్ దందా చేపిస్తూ జిసిసి, సివిల్ సప్లై శాఖల అధికారులు అక్రమంగా డబ్బులు దండుకుంటున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. జిల్లాలో పలు జిసిసి రేషన్ దుకాణాలలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియమితులైన వారి చేతుల్లోనే రేషన్ దుకాణాలు ఉన్నాయని, వారు స్థానికంగా ఉండకపోవడం సుదూర ప్రాంతాల నుండి వెళ్లి షాపులు తెరవడం, అవుట్ సోర్సింగ్ సిబ్బందికి బదులుగా వారి కుటుంబ సభ్యులు ఆయా రేషన్ షాపుల వద్ద ఉండటం పలు అనుమానాలకు ఆజ్యం పోస్తుంది. ఇప్పటికైనా జిసిసి సివిల్ సప్లై అధికారులు స్పందించి 2019లో అవుట్ సోర్సింగ్ ద్వారా జరిపిన నియామకాలు మరల రెన్యూవల్ ఆర్డర్ లేకుండా కంటిన్యూ చేయవద్దని, స్థానికంగా లేకుండా స్థానిక ఇతరులకు రేషన్ దుకాణాలను కొనసాగిస్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని, సదరు రేషన్ దుకాణాలలో ఏమైనా అవకతవకలు జరిగితే ఎవరిని బాధ్యులను చేస్తారో కూడా తెలియాల్సి ఉందని, ఆ దిశగా అధికారులు ముందుకు సాగాలని, ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వినియోగదారులు కోరుతున్నారు.

## జిల్లా పరిషత్ పదవ తరగతి విద్యార్థులకు

- పూర్వ విద్యార్థులు పరీక్ష ఫ్యాడ్లు, పెన్నులు ,పంపిణీ .

చంద్రుగొండ మార్చి 11 ప్రజా జ్యోతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అదే చంద్రుగొండ జిల్లా పరిషత్ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు 2009 2010 సంవత్సర విద్యార్థులు వారికి ఆఖరి పరీక్ష నిమిత్తము సుమారు వందమంది విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లు, పెన్నులు, స్కేలు, పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అల్లం సతీష్ ,మంద అనిల్, బండి సతీష్, ధారా రాజశేఖర్ ,రింగ్ అశోక్, దుర్గ ,ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం జరిగింది వీరిని పాఠశాల సిబ్బంది రాజకీయ నాయకులు మరియు గ్రామస్తులు అభినందించారు.



# విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు వైద్య శిబిరాలు నిర్వహణ

- విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు
- పరిశుభ్రత, పౌష్టికాహారంపై వైద్యుల సూచనలు






**అన్నపురెడ్డిపల్లి, మార్చి 11,ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల ఆశ్రమ పాఠశాలలు మరియు ప్రభుత్వ వసతి గృహాల్లో బుధవారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టగా, వైద్య అధికారి డాక్టర్ ప్రియాంక నాయకత్వంలో వైద్య బృందాలు విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు అందించారు.శిబిరంలో భాగంగా డాక్టర్ ప్రియాంక వసతి గృహాల వంటశాలలను పరిశీలించి వంట నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా బాలికల వసతి గృహాల్లో రక్తహీనత సమస్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అటువంటి సమస్య ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన మందులు ఇవ్వాలని సూచించారు.పిల్లలకు నిల్వ ఉన్న ఆహార పదార్థాలు ఇవ్వకుండా ఎల్లప్పుడూ తాజా మరియు పౌష్టికాహారం అందించాలని తెలిపారు.ఏదైనా ఆరోగ్య సమస్య తలెత్తిన వెంటనే వైద్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలని వసతి గృహ సిబ్బందికి సూచించారు.అలాగే విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించి ప్రతిరోజూ చేతులను సరిగా శుభ్రం చేసుకోవడం ఎలా అనే విషయాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ బాలరాజు, ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ చైతన్య, కేజీబీవీ ప్రత్యేక అధికారిణి శారదా, ఎంజేపీ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ప్రత్యేక అధికారి బురాన్ పాల్గొన్నారు. వైద్య ఆరోగ్యశాఖ తరపున ప్రజారోగ్య నర్సు ఎస్తేర్ రాణి, ఆరోగ్య విద్యాధికారి జయలక్ష్మి, ఆరోగ్య పర్యవేక్షకుడు ప్రకాశరావు, సమాజ ఆరోగ్య అధికారులు వాణి, సోనియా, లావణ్య, ఆరోగ్య సహాయకులు రామదాసు, కోటేశ్వరరావు, జయలక్ష్మి మరియు ఆశా కార్యకర్తలు పాల్గొని విద్యార్థులకు సేవలు అందించారు.

## త్రాగునీటిలో పురుగులు వస్తున్నాయనే ఆరోపణలు అసత్యం

- సీపీఐ నాయకులపై బురదజల్లే ప్రయత్నాలు ఆపాలి: కార్పొరేటర్ దాసరి శ్రీను



**కొత్తగూడెం, మార్చి 11 (ప్రజా జ్యోతి )** కొత్తగూడెం పట్టణంలోని 50వ డివిజన్‌లో త్రాగునీటిలో పురుగులు వస్తున్నాయన్న ఆరోపణలు పూర్తిగా అసత్యమని 50వ డివిజన్ కార్పొరేటర్ దాసరి శ్రీను స్పష్టం చేశారు. ఇటీవల సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణలపై ఆయన స్పందిస్తూ వివరణ ఇచ్చారు. ఈ విషయంపై కొంత మంది వ్యక్తులు సీపీఐ నాయకులపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. వాస్తవాలు ఏమిటో తెలుసుకోవాలంటే సంబంధిత వ్యక్తులు ఘటన స్థలానికి వచ్చి పరిస్థితిని పరిశీలించాలని సూచించారు. సింగరేణి పైప్‌లైన్‌లో మరమ్మతులు జరగాలంటే ముందుగా సింగరేణి సంస్థ యాజమాన్యంతో చర్చించి పనులు చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు. ఆ ప్రక్రియ గురించి తెలియని వారు నిరాధార ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. కొత్తగా ఎన్నికైన కార్పొరేటర్‌పై అనవసరంగా బురద జల్లే ప్రయత్నాలు మానుకోవాలని ఆయన సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ దాసరి శ్రీను తెలిపారు.

## హాస్టళ్లలో ఆరోగ్య శిబిరాలు



**చర్ల, మార్చ్ 11:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో బుధవారం చర్ల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హారిక ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చర్ల పరిధిలో గల హాస్టళ్లలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేసి వైద్యం అందించడం జరిగింది. కేజీబీవీ హాస్టల్, ఎస్టీ గర్ల్స్ హాస్టల్, ఎస్టి బాయ్స్ హాస్టల్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్ గర్ల్స్ విసిట్ చేసి విద్యార్థుల కు ఆరోగ్య పరీక్షలు చేసి 65 మంది చిరు వ్యాధులతో బాధ పడుతున్న విద్యార్థులకు వైద్యం అందించారు.ప్రతి హాస్టల్లో వంటశాలలు, స్టోర్ రూమ్,బాత్రూమ్,త్రాగు నీరు, పరిసరాలు పరిశీలించి తగు చూచనలు చేసారు.ఈ సందర్భగా డాక్టర్ హారిక మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ , డి.ఆమ్.అండ్.హెచ్ ఓహ్ ఆదేశాల ప్రకారం హాస్టల్స్ విసిట్ చేయటం జరిగింది అని ప్రతి హాస్టల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని,నీటి నిలువలు ఉండకుండా చూడాలని అదేవిధంగా బాత్రూంలు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, త్రాగటానికి మినరల్ వాటర్ ని అందించాలని, ఆహార పదార్థాల మీద ఎప్పుడు మూతలు ఉంచాలని, భోజనాలు కూడా ఆ మెనూ ప్రకారం అందించాలని, కూరగాయలు ఎప్పటికప్పుడు ఫ్రెష్‌గా తెచ్చుకోవాలని, హాస్టల్ సిబ్బందికి తెలియచేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రాంప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ నరసింహ , మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ గీత తులసి, ఆశ కార్యకర్త కుమారి, స్వప్న పాల్గొన్నారు.

తెలంగాణ క్రీడా పాఠశాల 4వ తరగతి ప్రవేశాలకు మండల స్థాయి ఎంపికలు

## మార్చి 13 నుంచి 17 వరకు ఎంపికలు నిర్వహణ

- ఎంఈఓ ఉండేటి ఆనంద కుమార్



**అన్నపురెడ్డిపల్లి, మార్చి 11,ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండలంలో తెలంగాణ క్రీడా పాఠశాలలో 4వ తరగతి ప్రవేశాల కోసం మార్చి 13 నుంచి 17వ తేదీ వరకు మండల విద్యా వనరుల కేంద్రంలో మండల స్థాయి ఎంపికలు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్ తెలిపారు.ప్రస్తుతం 3వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని ఈ ఎంపికలలో పాల్గొనాలని ఆయన సూచించారు. తెలంగాణ క్రీడా పాఠశాలలు హకింపేట, మేడ్చల్, కరీంనగర్, ఆదిలాబాద్ ప్రాంతాలలో ఉన్నాయని తెలిపారు.ఈ ఎంపికలను మండల విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు సున్నం కృష్ణారావు, లకావత్ జయరాం, వ్యాయామ ఉపాధ్యాయులు శీలం శ్రీనివాస్, వగ్గెలా స్వాతి నిర్వహిస్తారని తెలిపారు.

## గణేష్ బార్ షాప్‌లో నిలువు దోపిడీ....?

- వాటర్ బాటిల్‌పై రూ.5 అదనంగా వసూళ్లు చేస్తున్నారన్న ఆరోపణలు
- పార్కింగ్ ప్రదేశంలో బార్ నిర్వహణపై ప్రశ్నలు






GANESH
RESTAURANT & BAR
LEPAKSHI ROAD,KOTHAGUDEM
GSTIN:- 36AJSPB5618C2ZB

Bill No :1
Date :11-03-2026 Time :12:33 PM
Waiter :COUNTER
Table :1

| Sno | Name | Qty | RATE | Amount |
|---|---|---|---|---|
| 1 | SIGNATURE 60ML | 3 | 130.00 | [illegible] |
| 2 | WATER BOTTLE 1L | 2 | 25.00 | 50.00 |
| 3 | SODA | 1 | 20.00 | 20.00 |
| 4 | JUMBO GLASS | 1 | 5.00 | 5.00 |

Qty :7 465.00

NON-AC
Rs.465.00

THANK U & VIVIT AGAIN...




**కొత్తగూడెం, మార్చి 11 ( ప్రజాజ్యోతి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉన్న గణేష్ బార్ షాప్‌లో అధిక ధరలకు వస్తువులు విక్రయిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా వాటర్ బాటిల్‌పై నిర్దేశిత ధర కంటే అదనంగా రూ.5 వసూలు చేస్తున్నారని ఒక బాధితుడు ఆరోపించాడు. బుధవారం మద్యం సేవించేందుకు బార్‌కు వెళ్లిన వ్యక్తి వద్ద నుండి ధరల కంటే అధికంగా వసూలు చేయడంపై ఆయన బార్ యాజమాన్యాన్ని ప్రశ్నించినట్లు తెలిపారు. అయితే తాము నిర్ణయించిన ధరలకే మద్యం, వాటర్ బాటిల్స్, గ్లాసులు మరియు తినుబండారాలు విక్రయిస్తున్నామని యాజమాన్యం అహంకారపూరితంగా సమాధానం ఇచ్చిందని బాధితుడు పేర్కొన్నాడు. ఇదిలా ఉండగా పార్కింగ్ ప్రదేశంలోనే బార్ అండ్ రెస్టారెంట్ నిర్వహిస్తూ వినియోగదారుల నుంచి అధిక మొత్తాలు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. దీంతో అక్కడికి వచ్చే మందు బాబుల జేబులు ఖాళీ చేస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని స్థానికులు అంటున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు స్పందించి విచారణ జరిపి నిజానిజాలు వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లా కేంద్రంలోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం వెనుక అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని బాధితుడు పేర్కొన్నాడు. మందు బాబుల వివరణతో, పార్కింగ్ స్థలం మూసివేతపై, గణేష్ బార్ షాప్ నిర్వహణపై వరుస కథనలు ప్రజాజ్యోతి దినపత్రికలో త్వరలో.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాల వసతుల పరిశీలన

- పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి : ఎంఈఓ ఉండేటి ఆనంద కుమార్





**అన్నపురెడ్డిపల్లి, మార్చి 11,ప్రజా జ్యోతి:** అశ్వారావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డిపల్లి మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో గల పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాలను మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్ బుధవారం సందర్శించారు. ముఖ్యంగా ఆయా పరీక్ష కేంద్రాలలో మౌలిక వసతులైన త్రాగునీరు, లైట్లు, ఫ్యాన్లు, బెంచీలు తదితర సదుపాయాల లభ్యతను పరిశీలించారు.అనంతరం మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో సంబంధిత చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, కస్టోడియన్లతో సమావేశం నిర్వహించి పరీక్షల నిర్వహణపై తగు సూచనలు చేశారు.అన్నపురెడ్డిపల్లి మండలం నుండి మొత్తం 287 మంది విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. ఇందులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 133 మంది, సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో 117 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రగుంటకు చెందిన 37 మంది విద్యార్థులు చంద్రుగొండలో పరీక్షలకు హాజరవుతారని చెప్పారు.పరీక్షలకు సంబంధించి ఆయా సెంటర్లలో అన్ని రకాల సదుపాయాలు కల్పించామని, అన్ని శాఖల సమన్వయంతో పరీక్షలను సమర్థవంతంగా నిర్వహిస్తామని ఎంఈఓ ఉండేటి ఆనంద కుమార్ పేర్కొన్నారు.ఈ సమీక్షా సమావేశంలో చీఫ్ సూపరింటెండెంట్లు ఉప్పల్ రెడ్డి, శంకర్ మహదేవన్, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు చిట్టి మధు, మూర్తి, కస్టోడియన్లు వరప్రసాద్, వెంకటేశ్వరరావు, అన్నపురెడ్డిపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంగోతు వెంకటేశ్వరరావు, మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది వెంకట రమణ, శిరీష, నాగమణి పాల్గొన్నారు.

# సింగరేణి హెడ్ఆఫీస్లో నిర్మాణాత్మక స్ట్రక్చర్ సమావేశం



**కొత్తగూడెం సింగరేణి, మార్చి 11 – ప్రజాజ్యోతి:**సింగరేణి ప్రధాన కార్యాలయములోని జిఎం(పర్సనల్) ఐఆర్ పిఎం ఛాంబర్ లో బుధవారం సింగరేణి సంస్థ కార్పొరేట్ ఏరియా పరిధిలోని వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన సమస్యల గురించి జిఎం(పర్సనల్), ఐఆర్ పిఎం కవితా నాయుడు అధ్యక్షతన గుర్తింపు కార్మిక సంఘం (ఏఐటియూసి) నాయకులతో నిర్మాణాత్మక స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు. **ఈ సమావేశంలో ఈ క్రింది అంశాలపై చర్చించారు...**

–సింగరేణి ప్రధాన కార్యాలయం పాత గేటు నుండి బాబు క్యాంప్ వరకు రోడ్డు విస్తరణ.

– ప్రధాన ఆసుపత్రిలో కొత్తగా నిర్మించిన భవనంలో ఎక్స్–రే, సిటీ స్కాన్, ఎంఆర్ఐ సేవలను ఏర్పాటు చేయాలి..

– కొత్తగా నిర్మించిన ఫంక్షన్ హాల్లో డైనింగ్ హాల్ మరియు కిచెన్ రూమ్ నిర్మాణం.

–ప్రకాశం స్టేడియం మైదానాన్ని చదును చేయడం, వాకింగ్ ట్రాక్ వెంట ఉన్న పొదలను శుభ్రం చేయాలి.

– ఎంబీ, ఎంసీ రకం క్వార్టర్ల ప్రాంగణంలోని లైట్ జంగిల్ను శుభ్రపరచడం...

– సింగరేణి ప్రధాన ఆసుపత్రిలోని అన్ని స్త్రీ, పురుషుల వార్డులలో, క్యాజీవాలిటీ లలోని వాష్ రూమ్లను కొత్త శానిటరీ ఫిట్టింగులను అమర్చాలి. వార్డులు, క్యాజీవాలిటీ విభాగాలలో తాగునీటి సౌకర్యాన్ని కల్పించండి.

– మెయిన్ వర్క్ షాప్, సెంట్రల్ వర్క్ షాప్ లలో ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, టిండాల్ ఖాళీలను భర్తీ చేయడం.

– బాబు క్యాంప్, రైటర్ బస్తీలోని T2 టైప్ క్వార్టర్లకు బయటి కలరింగ్ పనులు చేయాలి.

– రైటర్స్ బస్తీలోని సైట్ ఆఫీసులో పురుషులు మరియు మహిళలకు విడి విడిగా టాయిలెట్ల నిర్మాణం, అవుట్ సోర్సింగ్ కార్మికుల పనిముట్లను ఉంచడానికి షెడ్ నిర్మాణం చేయాలి.

– బంగ్లోస్ ఏరియాలోని క్వార్టర్లకు నీటి సమస్యను నివారించడానికి 2 పంప్ హౌస్ను పునరుద్ధరించండి.

ఈ పది అంశాలపై సుధీర్ఘముగా సమీక్షించి సంస్థ పరిధిలో ఉన్న మేరకు వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని జిఎం(పర్సనల్), ఐఆర్ పిఎం కవితా నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం సెంట్రల్ సెక్రటరీ( ఏఐటియూసి) వంగా వెంకట్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ఏసిఎంఓ ఎం.ఉష, ఏజిఎం(ఐఈ) సిహెచ్.వెంకయ్య, ఏజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, ఏజిఎం(ఎక్స్ప్లోరేషన్) రాజ్ కుమార్, ఏజిఎం(పర్సనల్) ఐఆర్ వింగ్ కే.అజయ్ కుమార్, డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ కేసా నారాయణ రావు, డిజిఎం(సివిల్) రాజేంద్ర ప్రసాద్, ఏఐటితయూసి కార్పొరేట్ అసిస్టంట్ బ్రాంచ్ సెక్రటరీ రాము, ఇతర సంబంధిత డిపార్ట్మెంట్ల అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి కల్యాణ క్రతువు ప్రారంభం



**చర్ల , మార్చ్ 11:(ప్రజా జ్యోతి ):**చర్ల మండలంలో బుధవారం ఆయిల్ బంక్ ఏరియాలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా పసుపుకొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆయిల్ బంక్ ఏరియాలోని మారుతీ నగర్ లో శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయం నిర్మించి 25 సంవత్సరాలు పూర్తీ చేసుకుని 26వ సంవత్సరంలో అడుగు పెడుతున్న శుభ సందర్భంలో రాబోయే పరాభవ నామ సంవత్సరంలో శ్రీరామనవమి వేడుకను పురస్కరించుకొని బుధవారం ఆలయంలో గణపతి పూజ, సీతారాములకు పంజామృతాభిషేకములతో పూజా కార్యక్రమాలు నిర్వహించి పసుపు కొట్టే కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా ప్రారంభించామని ఈ పసుపు కొట్టే కార్యక్రమంతో శ్రీరామనవమి కల్యాణ క్రతువు కార్యక్రమాలు మొదలవుతాయని కావున భక్తులందరూ పాల్గొని ఆ సీతారామచంద్ర స్వామి వారి యొక్క అనుగ్రహాన్ని పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అభయాంజనేయ స్వామి వారి దేవాలయానికి భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి పసుపు కొట్టే కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించి సీతారామ చంద్ర స్వామివారి ఆశీస్సులు పొందారు .

## ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం





**చర్ల, మార్చ్ 11:(ప్రజా జ్యోతి ):**చర్ల మండలంలో బుధవారం తేగడ లోని కలివేరు రైతు వేదిక నందు రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.రైతులకు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన హెచ్ టి కాటన్ వల్ల కలిగే ప్రతికూల ప్రభావాల పై రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల బుచ్చిబాబు వ్యవసాయం లో అధునాతన పద్ధతులు అమలు చేసుకోవాలని వ్యవసాయం ఆధునిక సాంకేతిక సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం రైతులను చైతన్యవంతులను చేసి నూతన వ్యవసాయ ఉత్పత్తులపై అవగాహన ఉండాలని దొడ్డిలో కూరగాయల మొక్కలు పాదులు వేసుకుని ప్రతి ఇంటిలో ఒక నాలుగు కొబ్బరి చెట్లు పెంచాలని ప్రతి ఇంట్లో చిన్న అవసరాల కోసం కోళ్ల పెంపకం పెద్ద అవసరాల కోసం మేకలు గొర్రెలు పెంచుకోవాలని కనీస అవసరాలు తీర్చడానికి ఇవి ఉపయోగపడతాయని వరి నాటిన పది రోజుల తదనంతరం అజూల నాచు జాతి ప్రతి ఎకరాకు 250 గ్రాములు చొప్పున వేసుకుంటే వరిలో 70% కలుపు నివారణ 60 శాతం నీరు ఇంకా కొంద కాపాడుతుందని వచ్చే రోజులు పత్తి వ్యవసాయం చేసే రైతులకు సమయం వస్తుందని విత్తనాలు కొనే సమయంలో ప్రభుత్వం నియమించిన షాపులలోని మేలు జాతి పత్తి విత్తనాలు కొనుక్కొని నాటాలని హెచ్ డి పత్తి విత్తనాలు కొనకూడదని కొంటే కొన్న వారిపైన అమ్మిన వారి పైన శిక్ష తప్పదని కలుపు నివారణ కోసం మన రైతులందరూ గ్లైసిల్ వాడుతున్నారని ఆ మందు వాడకూడదని దానివలన మానవ జీవన విధానం మార్చి క్యాన్సర్నకు దారితీస్తుందని వరిలో వెదజల్లే వ్యవసాయాన్ని తేవాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల బుచ్చిబాబు ,ఏ ఓ ఎస్ . లావణ్య ,ఏఈవో లు వినీల, రామకృష్ణ , మైరాడ యెన్ జి ఓ నుండి అగ్రోనోమిస్ట్ షణ్ముఖ సాయి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు సిద్ధంగా ఉండాలి

- **బి.ఆర్.ఎస్ చర్ల మండల యూత్ కార్యదర్శి కుప్పల నిరంజన్**



**చర్ల మార్చి 11(ప్రజా జ్యోతి ):**చర్ల మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు ఇప్పటి నుంచే పూర్తిస్థాయిలో సిద్ధం కావాలని బి.ఆర్.ఎస్ చర్ల మండల యూత్ కార్యదర్శి కుప్పల నిరంజన్ సూచించారు. ప్రతి విద్యార్థి సమయపాలనతో చదువుతూ పాఠ్యాంశాలను పునశ్చరణ చేయాలని ఆయన తెలిపారు. విద్యార్థులు మోడల్ పేపర్లు, గత సంవత్సరాల ప్రశ్నాపత్రాలను సాధన చేయడం ద్వారా పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చని చెప్పారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు అనుకూలమైన చదువు వాతావరణం కల్పించి ప్రోత్సహించాలని ఆయన కోరారు. అలాగే పరీక్షలకు వెళ్తున్న విద్యార్థులకు ప్రజలు కూడా సహకరించి వారికీ తోడుగా నిలవాలని ఆయన విజ్ఞాప్తి చేశారు. పరీక్షలు సమయంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి సమాజం మొత్తం సహకరించగలని అన్నారు. కష్టపడి చదివి పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలలు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కుప్పల నిరంజన్ విద్యార్థులకు ఆకాంక్షించారు.

## ప్రజాజ్యోతి కథనానికి స్పందన

- **జెకె బస్టాండ్ లో వాహనాల తొలగింపు**


జెకె బస్టాండా... పార్కింగ్ కు అడ్డానా!

**ఇల్లందు, మార్చి 11, ప్రజాజ్యోతి:** ఇల్లందు పట్టణంలోని జెకె కాలనీతో గల బస్టాండ్ లో ప్రయాణికులకు ఇబ్బందులు కలిగేలా వాహనాలను పార్కింగ్ చేయడంతో ప్రజాజ్యోతి దిన పత్రికలో జెకె బస్టాండా... పార్కింగ్ కు అడ్డానా! అని ప్రచురితమైన కథనానికి బుధవారం అధికారులు స్పందించారు. స్థానిక జెకె బస్టాండ్ లో ప్రయాణికులకు అవకాశం లేకుండా వాహనాలను పార్కింగ్ చేయడంతో మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు సిబ్బంది వాటిని తొలగించారు. దీంతో ప్రయాణికులు ప్రజాజ్యోతి దినపత్రికలో కథనం రాసి తమ పక్షాన నిలిచినందుకు ధన్యవాదాలు తెలిపారు.



## బాలికల హాస్టల్ లో వైద్య శిబిరం



**చర్ల, మార్చ్ 11:(ప్రజా జ్యోతి ):**చర్ల మండలంలో బుధవారం సత్యనారాయణ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న పెదమిడిసిలేరు హాస్టల్ లో డాక్టర్ నగేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు .హాస్టల్లో ఉన్న విద్యార్థినులందరికి వైద్య పరీక్షలు నిర్వహించారు .ఎవరికి జ్వరాలు లేకపోవటంతో జలుబు, దగ్గు, దురదలు ఉన్న వారికి మందులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భగా డాక్టర్ నగేష్ మాట్లాడుతూ అందరు వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీళ్లు నిల్వలేకుండా సుకోవలని ఎల్లపుడు పరిశుభ్రమైన నీటిని తీసుకోవాలని గోర్లు చిన్నవిగా ఉంచుకోవాలని ,ఆహారం తినేముందు మరుగుదొడ్డిని ఉపయోగించిన తరువాత చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలని శుభ్రమైన దుస్తులను ధరించుకోవాలని శుభ్రం చేసుకునే పద్దతులను చెప్పడం జరిగింది.ఈ వైద్య శిబిరంలో 82 మందికి సాధారణ వ్యాధులకు మందులు ఇవ్వడం జరిగింది.హాస్టల్ లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనిమరుగు దొడ్లను రోజువారీగా శుభ్రపరచుకోవాలనివంట చేసే ప్రదేశంలో శుభ్రంగా ఉంచుకోవాలనివంట చేసేటప్పుడు వడ్డించేటప్పుడు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కున్న తరువాత మాత్రమే వడ్డించాలని రోజు వారిగా ఉపయోగించే ఆహార పదార్థాలు కూరగాయలు తాజాగా ఉండేలా చూసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలోడాక్టర్ నగేష్ మెడికల్ ఆఫీసర్ ,బాబురావు హెచ్ ఈ ఓ గ,తిరుపతమ్మ ఎమ్ పి హెచ్ ఎస్ , దీప్తిమౌనిక ఎమ్ హెల్ హెచ్ పి ,సుబ్బారావు హెల్త్ అసిస్టెంట్ సామ్రాజ్యం హెచ్.ఎమ్ ,మౌనిక ఏ ఎన్ ఎమ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుర హాస్టల్ లో వైద్య శిబిరం



**టేకుల పల్లి, మార్చి11, ప్రజాజ్యోతి :**టేకులపల్లి మండల సులానగర్ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్ ఆధ్వర్యంలోని బుధవారం కోయిగూడెం ఆశ్రమ పాఠశాల, మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర హాస్టల్ వైద్య శిబిరం నిర్వహించి ప్రత్యేక పరీక్షలు చేసి పిల్లలకు చికిత్సను అందించారు.పదవ తరగతి పరీక్షా సమయంలో పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం వంటశాలను, స్టోర్ రూమును పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు కూరగాయలను పరిశుభ్రంగా కడిగిన తర్వాత మాత్రమే వంటకు ఉపయోగించాలని వంటవారికి డాక్టర్ కంచర్ల వెంకటేష్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి శ్రీరామ్,స్థానిక ఎంపీడీవో మల్లీశ్వరి, ప్రిన్సిపల్ రవీందర్, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటేనే ప్రజా ప్రభుత్వం

- మండలంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు







**ఇల్లందు, మార్చి 11, ప్రజాజ్యోతి:** అభివృద్ధి అంటేనే ప్రజా పాలనా అని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. బుధవారం మండలంలో బొజ్జాయిగూడెం, మొండితోగు, విజయలక్ష్మీ నగర్, మిట్టపల్లి, ఇందిరా నగర్, బాలాజీనగర్ పంచాయతీలలో రూ. 1.53 కోట్లతో డ్రైనేజి, సిసి రోడ్ల పనులకు ఎమ్మెల్యే ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణాలకు దీటుగా గ్రామాలను కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో కాకుండా చేతుల్లో చేసి చూపిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదాలు ఉన్నయనడానికి ఉప ఎన్నికలు, సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలే నిదర్శనమన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం గత పాలకులు ఎవరు పట్టించుకున్న దాఖలాలు లేవని, మన ప్రజా ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న వారందరికి వాహనాలు, లోన్లు అందచేస్తుందని తెలిపారు. ఇందిరానగర్ పంచాయతీలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా గౌనెల సరోజని – రవి లబ్ధిదారుని గృహ ప్రవేశం చేయించి వారిని ఆశీర్వదించారు. అనంతరం ఇల్లందు మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట దివ్యాంగుల కార్పోరేషన్ ద్వారా మంజూరైన 15మంది లబ్ధిదారులకు రూ. 19.85 లక్షల వ్యయంతో స్కూటి, బ్యాటరి సైకిల్స్, బ్యాటరి వీల్ చైర్లను పంపిణి చేశారు. అదేవిదంగా దివ్యాంగుల వివాహ కానుక ద్వారా ట్రాన్స్ జెండర్ లోన్ల లో 8 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 11.55 లక్షల చెక్కులను పంపిణి చేయడం జరిగింది. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబు, వైస్ చైర్మన్ పెండేల రాజు, మాజీ వైస్ యంపిపి మండల రాము, మున్సిపల్ కౌన్సిలర్లు సైదుమియా, అజ్మీర వంశీ, చిల్లా విజయ భారతి, రాధ కమల్ కోరి, గోపగాని రాజు, రేఖ స్వరూప, మెరుగు కార్తీక్, రంప రమ్య, నీరుడు ఉపేంద్ర, పాబోలు స్వాతి, పింగళి అనూహ్య నరేష్, యండి జాఫర్, నీలపు రమేష్, కొర్లపాటి శివ కిరణ్, సర్పంచులు అరెం ప్రియాంక, గుగులోత్ నాగార్జున్, పాయం లలిత భార్గవ్, పాయం స్వాతి, వల్లాల మంగమ్మ, చందావత్ రమేష్, ఉప సర్పంచ్ అరేం కిరణ్, గుడెల్లి రేణుక ఉపేందర్, మండల అధ్యక్షుడు పులి సైదులు, నాయకులు పూనెం సురేందర్, కల్తీ పద్మ, సుదర్శన్, దండుగుల శివ, మడుగు వెంకటలక్ష్మీ, గాలిపల్లి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ఆశీర్వాదం తీసుకున్న దిండిగల దంపతులు





**ఇల్లందు, మార్చి 11, ప్రజాజ్యోతి:** తెలంగాణ ఉద్యమ నాయకుడు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ పెళ్లిరోజును పురస్కరించుకొని బుధవారం బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. కేసీఆర్ ఆహ్వానం మేరకు ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కు దిండిగల కుటుంబ సభ్యులతో హాజరైన దిండిగాల రాజేందర్ దంపతులను ఆప్యాయంగా ఆహ్వానించి శాలువాతో ఘనంగా సన్మానించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులందరిని పలకరించారు. దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ కేసీఆర్ ను తన పెళ్లి రోజు కలవడం సంతోషంగా ఉందని, తన జన్మ ధన్యమైనదని, కారణజన్ముడు నాకు దైవ సమానులైన తెలంగాణా జాతిపిత, తెలంగాణా తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ తనను ఆప్యాయంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలి పి, ఉద్యమం నాటి విషయాలను గుర్తుచేయడం నా జన్మలో మర్చిపోలేని విషయమన్నారు. తనపై ఇంతగా అభిమానాన్ని చూపిన కేసీఆర్ ను నేను, నా కుటుంబ సభ్యులు ఆజన్మాంతం రుణపడి ఉంటామని, మరల కెసిఆర్ ను ముఖ్యమంత్రిగా చూసేవరకు అవిశ్రాంతంగా పార్టీకి సేవ చేస్తానని స్పష్టం చేశారు.

## భాషా పండితులు, పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలి

- గిరిజన మంత్రి,గిరిజన శాఖ అడిషనల్ డైరెక్టర్కు వినతి పత్రం అందజేత

**టేకులపల్లి,మార్చి11,ప్రజాజ్యోతి:** గిరిజన సంక్షేమ పాఠశాలల్లో పనిచేస్తున్న భాషా పండితులు, పీఈటీ పోస్టులను వెంటనే అప్‌గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. బుధవారం హైదరాబాద్‌లోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం ఎదుట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు హరిలాల్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.అనంతరం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు,గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేవలం గిరిజన సంక్షేమ శాఖలోని ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో మాత్రమే పండిట్ , పిఈటి పోస్టులు అప్ గ్రేడ్ కాకుండా మిగిలి ఉన్నాయని,మిగిలిన అన్ని యాజమాన్యాలలో పండిట్ ,పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేసి ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి రెండు సంవత్సరాలు కావస్తున్నందున,గిరిజన సంక్షేమ శాఖలోని పండిట్ ,పీఈటీలకు నష్టం జరగకుండా వెంటనే పోస్టులను అప్గ్రేడ్ చేసి వారికి పదోన్నతులు ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. కాంట్రాక్టు ప్రెసిడెంట్ టీచర్లు గత 25 సంవత్సరాలుగా గిరిజన సంక్షేమ శాఖలో కాంట్రాక్టు విధానంలో పనిచేస్తూ సేవలు అందిస్తున్నందున వారికి మినిమం టైం స్కేల్ ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించి వారికి సర్వీసును రెగ్యులరైజ్ చేసి వారికి న్యాయం చేయాల్సిన అవసరం ఉన్నదని,ప్రతి ప్రాథమిక పాఠశాలలో పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని,సర్వీస్ పర్సన్లను నియమించాలని, గిరిజన సంక్షేమ శాఖలో కామన్ సర్వీస్ రూల్స్ ను రూపొందించి ఉపాధ్యాయులకు గ్రేడ్ వన్ హెచ్ డబ్ల్యుఓ, ఏటీడీఓ, డిటిడిఓ,డిడిలుగా పదోన్నతులు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి జోగా రాంబాబు,రాష్ట్ర అకమిక్ అకడమిక్ సెల్ మెంబర్ ఎం.రామాచారి,జిల్లా కార్యదర్శి కృష్ణ బాబు, కృష్ణయ్య, వెంకట్రామ్ రవి, ముత్తయ్య,రాములు, కస్నానాయక్,హరిలాల్,సుందర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఆర్థిక స్వావలంబనతోనే మహిళా సాధికారత సాధ్యం

- మహిళల చైతన్యమే సామాజిక మార్పుకు నాంది
- హక్కుల రక్షణ కోసం మహిళలు ఐక్యంగా పోరాడాలి
- ఏఐటియుసి మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం






**కొత్తగూడెం సింగరేణి, మార్చి 11 – ప్రజాజ్యోతి:** మహిళల చైతన్యమే సామాజిక మార్పుకు నాంది పలుకుతుందని, మహిళలకోసం రూపొందించిన రక్షణ చట్టాలు, హక్కులు పరిరక్షింపబడతాయని గుర్తింపు సంఘం ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏఐటియుసి మహిళా విభాగం ఆధ్వర్యంలో సింగరేణి ప్రధాన కార్యాలయం మరియు మెయిన్ హాస్పిటల్ లో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో వారు మాట్లాడారు. సింగరేణి ప్రధాన కార్యాలయం, మెయిన్ హాస్పిటల్ లో వివిధ విభాగాల్లో సేవలందిస్తున్న అధికారి రాజ్యలక్ష్మీ డిజిఎం(ఐ టీ) , పద్మ (పర్చేస్), డాక్టర్ రాజీవ్ తేజ్, స్టాఫ్ నర్స్ విజయలక్ష్మి లను ఏఐటియుసి మహిళా విభాగం శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధికారి రాజ్యలక్ష్మి, డాక్టర్ రాజీవ్ తేజ్ మాట్లాడుతూ... మహిళలు మానసికంగా, శారీరికంగా దృఢంగా ఉండాలని, మహిళా ఉద్యోగులు ఎందులోనూ తక్కువ కాదు అనే విధంగా ఉండలని,అత్యంత సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని అన్నారు, కార్యాలయంలో మరియు ఇంటి కార్యక్రమాలను రెండింటిని చేయగలను అని నిర్ణయించుకొని ముందుకు సాగాలని,అదేవిధంగా పివికే 5 ఇంక్లెన్ అండర్ గ్రౌండ్ మైన్ లో 10 మందికి పైగా మహిళా అధికారులు సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు,ఇకముందు కూడా మహిళా సాధికారత వాతావరణం సింగరేణి సంస్థ లో ఎక్కువ ఉంటుందని,సంస్థ ఉన్నతి లో మహిళా పాత్ర ఉన్నతమైనది గా మనం ఉండాలి అని తోటి సింగరేణి మహిళ ఉద్యోగులకు హితవు పలికారు. సింగరేణి యాజమాన్యం మహిళల సౌకర్యాలు కోసం క్రేచ్ రూమ్ ఏర్పాటుచేయాలని, ప్రత్యేక డైనింగ్ హాల్ ఏర్పాటుచేయాలని,మహిళా ఉద్యోగులకు ఎటువంటి సమస్య ఉన్న తమకు తెలియచేయాలని ఏఐటియుసి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉషా సౌమ్య రజిత శారద రమా పూజిత , మహిళా ఉద్యోగులు అందరు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ క్రిస్టఫర్ సహాయ కార్యదర్శి రాము ఆర్గనైజింగ్ కార్యదర్శులు నితిన్,రవీందర్, నాగయ్య ,శ్యామ్,రంజిత్, రామకృష్ణ,అనంత లక్ష్మి,సరిత, డాక్టర్ వినూత్న, డాక్టర్ సువర్ణ రేఖ, కృష్ణవేణి , పుష్ప , మౌనిక, వరుణ్యా ,మమతా, కళ్యాణి నాగమణి, నాగగీత,తాతిదారులు పాల్గొన్నారు.

## 7వ వార్డులో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్



**ఇల్లందు టౌన్, మార్చి 11, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాలు, మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ సూచనల మేరకు మున్సిపల్ పరిధిలోని, 7వ వార్డులో కౌన్సిలర్ గోపగాని రాజు గౌడ్ ఆధ్వర్యంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టారు. ఆడెపు ఎల్లయ్య ఇంటి పక్కన గల బాక్స్ డ్రైనేజీ లో మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ సుబ్బలక్ష్మి, జవాన్ లక్ష్మణ్, శానిటేషన్ సిబ్బంది వంశీ, భారతి, వార్డు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆరంభంలోనే గుర్తిస్తే... ఆరోగ్యానికి మేలు




- **జీవనశైలి మార్పులతో కిడ్నీ వ్యాధులు దూరం**
- **అవగాహనతో ఆరోగ్యాన్ని కాపాడుకుందాం**
- **అవగాహనతో ఆరోగ్యాన్ని కాపాడుకుందాం**
- **కిడ్నీ దినోత్సవం సందర్భంగా ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం**

**అశ్వారావుపేట, మార్చి 11, ప్రజాజ్యోతి:** మన శరీరం నుంచి అనవసరమైన వ్యర్థాలను తొలగించడానికి కిడ్నీలు పనిచేస్తాయి. కిడ్నీల్లో లోపం ఉంటే శరీరంలో పోషకాలు బయటకు వెళ్లిపోతాయి. శరీరంలోని ఖనిజాలు, నీరు మొదలైన వాటి సమతుల్యతను కాపాడుకోవడానికి కిడ్నీలు సరిగా పని చేయాల్సిందే. చాలామంది ఉప్పు ఎక్కువగా తినడం, ధూమపానం, మద్యం తాగడం మూత్రపిండాలకు హానికరం అనుకుంటారు అంతవరకు నిజమే కానీ మనకు ఆరోగ్యంగా అనిపించే అనేక అలవాట్లు కూడా కిడ్నీ వ్యాధులకు కారణం అవుతున్నాయన్నాది నిజం. వాటి అధిక వినియోగం కుడా మన కిడ్నీలు మీద చెడు ప్రభావాన్ని చూపిస్తుంది ప్రపంచవ్యాప్తంగా కిడ్నీ వ్యాధుల కేసులు ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయి. కిడ్నీవ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం మార్చిలో రెండవ గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని జరుపుకుంటారు. "ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, ఇటీవల కిడ్నీ సంబంధిత వ్యాధులు మరణాలకు ప్రధాన కారణమవుతున్నాయి. గత రెండు దశాబ్దాల్లో కిడ్నీ సంబంధిత సమస్యల కేసులు వేగంగా పెరుగుతుండటం, చిన్నారులు కూడా ఈ వ్యాధి బారిన పడుతుండటం ఆందోళనకలిగిస్తుంది. ఇండియన్ సొసైటీ ఆఫ్ పీడియాట్రిక్ నెఫ్రాలజీ నివేదిక ప్రకారం ప్రతి 10 మంది పిల్లలలో సుమారు ముగ్గురు పిల్లలకు శూన్యం పనిచేయకపోవడం (కిడ్నీసమస్య)తో బాధపడు"తున్నారంటే సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లల్లో వచ్చే కిడ్నీ వ్యాధిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**వైద్యులు ఏమంటున్నారంటే...**

మూత్రపిండాలు రక్తాన్ని ప్రాసెస్ చేస్తాయి. మూత్రపిండాలు శరీరం నుండి కలుషితాలను తొలగిస్తాయి. శరీరంలో నీటి సమతుల్యతను కాపాడుతు వాల్యూమ్ ద్వారా యూరిక్ యాసిడ్ ను మూత్రం ద్వారా బయటకు పంపుతాయి. శరీరంలో కాల్షియం స్థాయిని నిర్వహించడంలో కిడ్నీలు కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని, అనేక కారణాల వల్ల కిడ్నీ పనితీరు తగ్గడం ప్రారంభమవుతుందన్నారు. మూత్ర పిండాల వడపోత సామర్థ్యం తగ్గడం ప్రారంభమవుతుందని, దీంతో కిడ్నీలు దెబ్బతినడం మొదలవుతుందన్నారు. కిడ్నీ వైఫల్యం ఇతర అవయవాలను కూడా ప్రభావితం చేస్తుందని, దీని కారణంగా శరీరం అనేక వ్యాధులకు నిలయంగా మారటంతో కొన్ని సందర్భాలలో ప్రాణాంతకం కూడా కావచ్చు అంటున్నారు.

**పిల్లలు కిడ్నీ వ్యాధికి ఎందుకు గురవుతున్నారు?**

ఈరోజు పిల్లల్లో ప్యాకేజ్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్ వినియోగం బా గా పెరిగిపోయిందని ఫోర్టిస్ హాస్పిటల్ యూరో-ఇంకాలజీ అండ్ రీనల్ ట్రాన్స్ ప్లాంటేషన్ విభాగం నిపుణులు చె బు తున్నారు. వీటిలో పిల్లల కిడ్నీలను దెబ్బతీసే అనేక అం శా లు ఉంటాయంటున్నారు. ప్యాక్ చేసిన ఆహారాలలో ఉ ప్పు కూడా ఉంటుందని, ఇది శరీరంలో సోడియం స్థాయి ని పెం చుతుందని, సోడియం కిడ్నీల నుండి నీటిని బయటకు పం పటంలో క్రియాశీలకంగా పనిచేస్తుదని .ఇది కిడ్నీలపై ఎ క్కువ ఒత్తిడిని కలి గించి, మూత్రపిండాలు దెబ్బతినే ప్ర మా దాన్ని పెంచుతుందంటున్నారు. ఇది మూత్రపిండాల వ్యాధికి ప్రధాన ప్రమాద కారకంగా మారుతుందంటున్నారు.

**మూత్రపిండాల వ్యాధిని గుర్తించటం ఎలా...?**

పిల్లలలో స్థిరమైన బరువుతగ్గడం ముఖం మీద వాపు డైసూరియా, మూత్రం రంగులో మార్పుమూత్ర విసర్జనకు ఎక్కువ సమయం పడుతుండటం, కడుపు నొప్పి ఆకలి లేకపోవడం. అలసట వంటి లక్షణాల ద్వారా కిడ్నీ వ్యాధిలను గుర్తించవచ్చు.

**మూత్రపిండాల కోసం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?**

జీవనశైలిని సరిగ్గా ఉంచుకోవటం, పిల్లలకు ఇంటిలో వండిన సాధారణ, పోషకమైన ఆహారాన్ని ఇవ్వటం ద్వారా కిడ్నీ సమస్యలు రాకుండా చూసుకోవచ్చు . పిల్లలను ఫాస్ట్ ఫుడ్ మానిపించి, తగినంత మొత్తంలో నీరు, ఇతర ద్రవాలను తాగమని చెప్పాలి. నుంచి ఆహారపు అలవాట్లను అలవర్చు కోవటం వలన కిడ్నీ సంబంత వ్యాధుల నుండి రక్షణ పొందొచ్చని వెద్యులు తెలుపుతున్నారు.

**మూత్రపిండాల ఆరోగ్యం మానవ శైలికి ఎంతో ముఖ్యం..**

**డా. రవిబాబు.. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల పర్యవేక్షణ అధికారి**

మూత్రపిండాల ఆరోగ్యం మానవ జీవన శైలికి ఎంతో ముఖ్యమని, ఆరోగ్యకర మైన అలవాట్లు అలవర్చుకోవడం ద్వారా కిడ్నీ సమస్యలను నివారించుకోవచ్చని. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల పర్యవేక్షణ అధికారి రవిబాబు అన్నారు. ఆహారంలో ఉప్పు తగ్గించు



కోవడంతో పాటు జంక్ ఫుడ్ నిల్వ ఆహార పదార్థాలు మానేయాలని రోజు కనీసం ఓ అర్థగంట నడక మంచిదన్నారు. వ్యాయామం వలన శారీరక మానసిక ఆరోగ్యంతో పాటు రక్తంలో గ్లూకోజ్, రక్తపోటు తగ్గుతాయని ఇవన్నీ కిడ్నీలు ఆరోగ్యంగా ఉండేం దుకు తోడ్పడతాయన్నారు..

**మానవ శరీరంలో మూత్రపిండాలు కీలకం....**

**డా. తూకారం రాథోడ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి**

మానవ శరీరంలో మూత్రపిండాలు కీలక భూమిక పోషిస్తాయని అవి రక్తాన్ని శుభ్రం చేయడం ద్వారా వ్యర్థాలను తొల గించి నీటి సమతుల్యతను నియంత్రించడంతో పాటు రక్తపో టును అదుపులో ఉంచుతాయన్నని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. తుకారం రాథోడ్ అన్నారు. మూ త్రపిండాల వ్యాధిని ప్రారంభంలో గు ర్తించడం వల్ల ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చని, హార్ట్ ఎటాక్స్, హైబీపీ, డయాబెటిస్ తర్వాత ఎక్కువగా ప్రజలకు కిడ్నీ సమస్యలే ఉంటున్నాయన్నారు. కిడ్నీ వైఫల్యం వలన శరీరంలో ఇతర అవయవాలు కూడా ప్రభావితం అవుతాయని దీని కారణంగా శరీరం అనేక వ్యాధులకు నిలయంగా మారుతుందన్నారు. కిడ్నీ సమస్యలపై అశ్రద్ధ చేయకుండా ఏమాత్రం అనుమానం వచ్చి నా వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు.



# తాగుతున్నారు....చిక్కుతున్నారు

- **చుక్కేసి వాహనం నడిపితే చిక్కులే**
- **మత్తులో వాహనం తీస్తే... లోపలేసుడే**
- **గుర్తుపెట్టుకోండి....తగిన మూల్యం చెల్లిస్తారు**
- **మందుబాబులపై ఉక్కుపాదం మోపుతున్న పోలీసులు**

**అశ్వారావుపేట, మార్చి 11, ప్రజాజ్యోతి :** సరదా కోసం చుక్కేసి వాహనాలు నడిపే వాహనదారులకు చిక్కులు తప్పవు. మద్యం మత్తులో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అశ్వారావుపేట సర్కిల్ పరిధిలో పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీలు చేపట్టి జరిమానాలు విధిస్తూ, అవసరమైతే కేసులు నమోదు చేస్తున్నారు. గత ఏడాది నుంచి పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవే పై గట్టిగా దృష్టి సారించారు. సీఐ నాగరాజు , ఎస్సై యాయతిరాజు ప్రధాన రహదారులు, కూడళ్లలో కాపు కాచి మరి మద్యం బాబుల ఆట కట్టిస్తున్నారు. కానిస్టేబుల్ లను బృం దాలుగా ఏర్పాటు చేసి పట్టణ శివారు ప్రాంతాలు, కాల



నీలలో బహిరంగ మద్యపానంపై కొరడా ఝుళిపిస్తున్నారు .

**పట్టణంలో విస్తృత తనిఖీలు...** పట్టణంలోని ప్రధాన కూడళ్లలో పోలీసులు తనిఖీలతో పాటు,బ్రీత్ ఎనలైజర్ తో పరీక్షలు చేపడుతున్నారు. ప్రధానంగా భద్రాచలం రోడ్ , జంగారెడ్డిగూడెం వెళ్లే ప్రధాన రహదారి, ఖమ్మం ప్రధాన రహదారి, గాంధీ బొమ్మ సెంటర్ , భగత్ సింగ్ సెంటర్ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పరీక్షలు చేస్తున్నారు.

**చుక్కేసి నడిపితే చిక్కులే...** డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో చిక్కిన వారికి ఎనలైజర్ యంత్రంలో 100 మీ.లీ రక్తలో బీఏసీ స్థాయి 30మి.గ్రా కంటే తక్కువుంటే వదిలేస్తారు. ఎక్కువుంటే కేసు నమోదు చేసి న్యాయస్థానానికి పంపిస్తారు. పట్టుబడిన వారిలో 51-100మి. గ్రా స్థాయి ఉన్నవారే అధికంగా ఉంటున్నారు. 30-50 మి.గ్రాల స్థాయి వారిది రెండోస్థానం. మరోవైపు 300 మి.గ్రాల స్థాయి ఉన్నవారు వాహనాలను నడపడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

**రూ. 10వేలు జరిమానా లేదా 6 నెలల జైలుశిక్ష...**

ట్రాఫిక్ నిబంధనల ప్రకారం మద్యం తాగి వాహనం నడిపి తే శిక్షలు కఠినంగా ఉంటున్నాయి. వాహనాన్ని స్వాధీనం చే సుకుని కేసు నమోదు చేసి జరిమానా నిమిత్తం కోర్టుకు పంపుతారు. న్యాయమూర్తులు రూ.10వేల జరిమానా, చెల్లించని పక్షంలో ఆరునెలల జైలు శిక్ష విధిస్తున్నారు. అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఏడాది సుమారు 960 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి జరిమానాలు వేసి కొన్ని కేసులను కోర్టుకు సైతం బదిలీ చేశారు. ఈ ఏడాదిలో జనవరి నుంచి ఇప్పటి వరకు 180 పైగా కేసులు నమోదు చేయడం గమనార్హం.

**ప్రధానంగా యువతపై దృష్టి...**

**పి నాగరాజు.. సర్కిల్ ఇన్స్పెక్టర్, అశ్వారావుపేట**



మద్యం తాగి వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురై చనిపోతున్న వారిలో ఎక్కువగా యువకులే ఉన్నట్లు గుర్తించాం. దీన్ని దృష్టిలో ఉంచుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో వారినే లక్ష్యంగా చేసుకొని పట్టుకుంటున్నాం.

కొంద రు విద్యార్థులు తల్లిదండ్రులిచ్చే ప్యాకెట్ మనీతో మద్యం తాగుతు పట్టణ, శివారు ప్రాంతాలనే తేడా లేకుండా ద్విచక్రవాహనాలను ఇష్టారాజ్యంగా నడుపుతూ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. పిల్లలను తల్లిదండ్రులు కూడా నియంత్రించాలి.

**నిరంతరం పర్యవేక్షిస్తున్నాం...**

**యాయాతి రాజు....సబ్ ఇన్స్పెక్టర్**




మద్యం తాగి వాహనాలు నడపడం, అతివేగం, అజాగ్రత్త కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకొని ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. అందువలన మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై నిరంతరం పోలీసుల పర్యవేక్షణ కొనసాగుతుంది . ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలి.ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించలి, మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటాం వాహన దారులు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

- సురక్షిత తాగునీటి వినియోగంపై ప్రజలకు అవగాహన అవసరం
- చదువుల్లో ముందుండాలంటే విద్యార్థుల వంద శాతం హాజరు తప్పనిసరి
- చంద్రుగొండ మండల పర్యటనలో జిల్లా కలెక్టర్ అంకిత్







**కొత్తగూడెం కలెక్టరేట్: మార్చి 11 :ప్రజాజ్యోతి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో బుధవారం జిల్లా కలెక్టర్ అంకిత్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని బెండలపాడు గ్రామం సహా పలు ప్రాంతాల్లో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్ర నిర్మాణం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, ఆశ్రమ పాఠశాల, బస్టాండ్ పారిశుద్ధ్య కార్యక్రమాలు తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మిషన్ భగీరథ ఆధ్వర్యంలో ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన సురక్షిత త్రాగు నీటి వినియోగంపై అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోర్ నీరు, మిషన్ భగీరథ నీరు, ఆర్వో ప్లాంట్ ద్వారా శుద్ధి చేసిన నీటిలో లవణాల తేడాలను ప్రయోగాత్మకంగా ప్రజలకు వివరించారు. త్రాగునీటిలో ఉండే సహజ మినరల్స్ మన శరీరానికి ఎంతో అవసరమని, అధికంగా శుద్ధి చేసిన నీటిని మాత్రమే వినియోగించడం వల్ల అవసరమైన లవణాలు తగ్గి ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశముందని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా అందుతున్న సురక్షిత మంచినీటిని ప్రజలు తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ప్రజల్లో సురక్షిత త్రాగు నీటి వినియోగంపై అవగాహన పెంపొందించేందుకు అధికారులు మరింత చురుకుగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా నేడు నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులకు నిర్వహించనున్న ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొని ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో చురుకుగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

అనంతరం బెండలపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న మధ్యాహ్న భోజనం, వారానికి ఎన్ని గుడ్లు అందుతున్నాయి, భోజనం నాణ్యత ఎలా ఉందనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల తరగతి గదిలో ఏర్పాటు చేసిన పెయింటింగ్‌లు పరిశీలించి అభినందించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడిన కలెక్టర్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, హాజరు శాతం, మరుగుదొడ్ల సంఖ్య, వాటి పరిశుభ్రత వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.

పాఠశాలలో 120 మంది విద్యార్థులు ఉండగా హాజరు శాతం తక్కువగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్ దీనిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు తరగతులకు క్రమం తప్పకుండా హాజరు కాకపోతే చదువుల్లో వెనుకబడే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ప్రతి విద్యార్థి పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు అయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. అవసరమైతే విద్యార్థుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి పిల్లలను పాఠశాలకు పంపేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. పాఠశాలలోని మరుగుదొడ్ల పరిశుభ్రతను పరిశీలించి వాటిని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సూచించారు. వంటగదిలో ఆహార పదార్థాలు, నిల్వ సరుకులను తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందించాలని అధికారులకు సూచించారు.

గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పలువురు లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణ పనులను ప్రత్యక్షంగా తనిఖీ చేసి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి ఇల్లు నిర్మాణానికి మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకున్నారా, నిర్మాణానికి అవసరమైన ఇసుక ఎక్కడి నుంచి తీసుకొస్తున్నారు, పనులు కొనసాగించడంలో ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసుకుని నివాసం ఉంటున్న కుటుంబాలను కూడా కలెక్టర్ సందర్శించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

చంద్రుగొండలో నూతనంగా నిర్మిస్తున్న అంగన్‌వాడీ కేంద్ర భవనాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతో కీలకమని అన్నారు . గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం, ఆరోగ్య సేవలు అందించే ప్రధాన కేంద్రాలుగా అంగన్‌వాడీలు పనిచేస్తున్నాయని తెలిపారు. అందువల్ల అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.

చంద్రుగొండ ఆశ్రమ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, వంటగది, త్రాగునీటి వసతి, కిచెన్ గార్డెన్ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. తొమ్మిదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా, ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు సరిపడా మరుగుదొడ్లు లేవని, క్రీడలు ఆడుకునేందుకు ఫిజికల్ ట్రైనర్ అవసరమని తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఐటీడీఏ పీవోతో మాట్లాడి అవసరమైన మరుగుదొడ్లు నిర్మించడంతో పాటు ఫిజికల్ ట్రైనర్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

ఐదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి పాఠ్యపుస్తకాలను చదివించి ఇంగ్లీష్ చదవడంలో వారి సామర్థ్యాలను పరిశీలించారు. ఐటీడీఏ ప్రత్యేకంగా రూపొందించిన "ఉద్దీపకం" పుస్తకాన్ని కూడా పరిశీలించారు. కిచెన్ షెడ్‌ను తనిఖీ చేసి మెనూ ప్రకారం ఆహారం వండుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. బయట నుంచి తెచ్చే పెరుగు కలుషితం అయ్యే అవకాశం ఉన్నందున పాలను కాచి పాఠశాలలోనే పెరుగు తయారు చేసి విద్యార్థులకు అందించాలని సూచించారు. ఆహార పదార్థాలను చల్లటి ప్రదేశంలో భద్రపరచాలని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని తెలిపారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్‌ను అభినందిస్తూ లైబ్రరీ ఏర్పాటు చేయాలని సూచించారు.

చంద్రుగొండ బస్టాండ్‌ను కూడా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను సమీక్షించారు. బస్టాండ్ ఆవరణలోకి బస్సులు రావడం లేదని సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సులు బస్టాండ్‌లోకి వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం బస్టాండ్‌లో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ మరుగుదొడ్లను పరిశీలించి వాటిని పరిశుభ్రంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమాల్లో సీపీఓ సంజీవ రావు,మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో అశోక్, ఎంపీవో ఖాన్, ఎంపీపీ ఖాన్, సర్పంచ్ బొర్రా లలిత కుమారి, సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, ఎంఈఓ,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,సంబంధిత శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్ఆర్‌డీజీ స్కూల్ విద్యార్థుల గోస పట్టేదెవరికీ..?

(మొదటి పేజీ తరువాయి...)

తీరు పై విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్న పరిస్థితి నెలకొంది. అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని బాధితులు ఆవేదనకు గురవుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఫీజులు చెల్లించడంలో ఆలస్యమైతే స్కూల్ యాజమాన్యం చిన్నారుల ను మానసిక ఒత్తిడికి గురించేస్తున్నారని స్థానికంగా చర్చనీయంశంగా మారింది. ఎస్ఆర్‌డీజీ స్కూల్ యాజమాన్యం తీరు వలన అనేక ఘటనలు చోటు చేసుకుంటుంటే జిల్లా విద్యాశాఖ అధికారులు మౌనం వహిస్తున్నారని బాధిత తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. దీనితో ఎస్ఆర్‌డీజీ స్కూల్ లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల కారణంగా విద్యార్థులు మనస్థాపానికి గురవుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల అదే పాఠశాలలో చదువుతున్న ఒక విద్యార్థి పై పాఠశాల ఉపాధ్యాయుల మానసిక ఒత్తిడికి గురై మస్థాపం లో ఎలుకల మందు తాగిన ఘటన మరువక ముందే మరో మైనర్ విద్యార్థిని పట్ల ఎస్ఆర్‌డీజీ స్కూల్ ఉపాధ్యాయులు అవమానకరంగా ప్రవర్తించినట్లుగా ఘటన చోటు చేసుకోవడంపై విద్యార్థి సంఘాల నేతలు మండిపడుతున్నారు. విద్యార్థులు పాఠశాలలో చేరే సమయంలో చెప్పే ధరల కంటే అధిక ఫీజుల వసూళ్లకు పాల్పడుతున్నారన్న విమర్శలు వచ్చిపడుతున్నాయి. టేకులపల్లి ప్రాంతానికి చెందిన విద్యార్థుల పట్ల ఫీజుల భారం మోపి విద్యార్థులను, తల్లిదండ్రులను ఇబ్బందులు గురిచేస్తున్న ఘటన కూడా ఉన్నట్లు బాధితులు పేర్కొంటున్నారు. పాఠశాలలో ఫీజులు సకాలంలో చెల్లించని కారణంగా ఉద్దేశంపూర్వకంగా చిన్న వయస్సులోనే విద్యార్థులు మనస్థాపానికి గురయ్యే విధంగా ఉపాధ్యాయులు ఒత్తిడికి గురి చేసే విధంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఉపాధ్యాయుల చే అవమానానికి గురైన బాధిత కుటుంబం న్యాయం కోసం చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దీంతో ఆ విద్యార్థినికి న్యాయం జరుగుతుందా లేదా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే పాఠశాలలో అధిక ఫీజుల వసూళ్లు జరుగుతున్నాయని కూడా తల్లిదండ్రులు ఆవేదనకు గురౌతున్నారు. ప్రతి సంవత్సరం ఫీజులు పెంచుతూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నారని వారు వాపోతున్నారు. ఫీజులు చెల్లించడంలో ఆలస్యం జరిగినప్పుడు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో పాఠశాలల్లో జరుగుతున్న ఘటనలపై జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న ఇటువంటి వ్యవహారాలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## దమ్మపేటలో నీటి ట్యాంకుల శుభ్రతపై ప్రత్యేక చర్యలు- క్లోరినేషన్ నిర్వహణ



**దమ్మపేట, మార్చి.11(ప్రజాజ్యోతి):** ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని దమ్మపేట గ్రామపంచాయతీ పరిధిలోని మంచినీటి ట్యాంకులను బుధవారం శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో ఉన్న ఏడు మంచినీటి ట్యాంకుల్లో పేరుకుపోయిన పూడికను తొలగించి బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రం చేసి క్లోరినేషన్ నిర్వహించారు.ప్రజలకు రక్షిత తాగునీటిని అందించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నామని పంచాయతీ పాలకవర్గ సభ్యులు తెలిపారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. నీటి సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు అందరూ ముందుండాలని కోరారు. నీటి సరఫరాలో అంతరాయం కలగకుండా ప్రతి నెల గ్రామపంచాయతీ పరిధిలోని వాటర్ ట్యాంకులను శుభ్రపరిచే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి, రాంబాబు, కార్యదర్శి బండి అనంత్ కుమార్, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, గోళ్ల భవాని, కృష్ణ యాదవ్, రూపా రాంబాబు, గ్రామస్తులు దేవయ్య, శంకరగిరి అయ్యప్ప, చిలకా శ్రీను, పంపు ఆపరేటర్లు రాంబాబు, అన్నవరం, అజీజ్, రాఘవులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల సన్నాహాలపై ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సమీక్ష



**దమ్మపేట, మార్చి. 11(ప్రజాజ్యోతి ):** మార్చి 14 నుంచి జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో దమ్మపేట మండలంలోని పలు పాఠశాలలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా పార్కలగండి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల, పెద్దగొల్లగూడెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, మల్కారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను పరిశీలించారు.
ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ఎమ్మెల్యే పరీక్షల పట్ల భయపడకుండా ధైర్యంగా చదువుకోవాలని సూచించారు. ప్రతిరోజూ చదివిన పాఠాలను పునర్విమర్శ చేసుకుంటూ సమయపాలనతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. లక్ష్యంతో చదివి తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు.అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక ప్రణాళికతో వారికి అదనపు శిక్షణ ఇవ్వాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## రెండోసారి రాష్ట్ర బాలల హక్కుల సంరక్షణ కమిషన్ సభ్యుడిగా ఉండవల్లి గాంధీబాబు

- బాలల హక్కుల పరిరక్షణలో సేవలకు గుర్తింపు



**భద్రాచలం, మార్చి 11, ప్రజా జ్యోతి :** అల్లూరి సీతారామరాజు జిల్లా విఆర్‌పురం మండలం రేఖపల్లి గ్రామానికి చెందిన ఉండవల్లి గాంధీబాబును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర బాలల హక్కుల సంరక్షణ కమిషన్ సభ్యుడిగా మరో సారి నియమించింది. గాంధీబాబు 2017 నుంచి 2022 వరకు కమిషన్ సభ్యుడిగా పనిచేసి బాలల హక్కుల చట్టాల అమలులో కీలక పాత్ర పోషించారు. ఆ కాలంలో బాలల హక్కుల ఉల్లంఘనలకు సంబంధించిన అనేక సున్నితమైన కేసులను పరిశీలించి, బాధిత పిల్లలకు న్యాయం జరిగేలా కృషి చేశారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుని ఆయన విద్య, వైద్యం, బాల్యవివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్నారు. మరోసారి కమిషన్ సభ్యుడిగా అవకాశం లభించడం పట్ల గాంధీబాబు స్పందిస్తూ, బాలల హక్కులను రక్షించడం మాత్రమే కాకుండా వారి భవిష్యత్తు అభివృద్ధికి కూడా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, సామాజిక కార్యకర్తలు గాంధీబాబుకు శుభాకాంక్షలు తెలిపారు

## యువ క్రికెట్ క్రీడాకారులకు కిట్ల పంపిణీ

- ఏకే–47 స్పోర్ట్స్ సంస్థ ఆధ్వర్యంలో క్రీడాకారులకు ప్రోత్సాహం



**భద్రాచలం, మార్చి 11,ప్రజాజ్యోతి :** భద్రాచలంలో యువ క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఏకే–47 స్పోర్ట్స్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇద్దరు యువ క్రీడాకారులకు ఒక్కొక్కరికి సుమారు రూ.40 వేల విలువైన క్రికెట్ పరికరాలను అందజేశారు. యువ క్రీడాకారులు క్రీడల్లో మరింత రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సహాయాలతో యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకే–47 స్పోర్ట్స్ సంస్థకు చెందిన మహమ్మద్ అబ్దుల్ ఖలీల్, క్రికెట్ కోచ్ శరణ్ తేజ, లల్లూ తదితరులు పాల్గొన్నారు

# 108 మంది మావోయిస్టుల లొంగుబాటు






(మొదటి పేజీ తరువాయి...)
సాధించాయి.బుధవారం జగదల్పూర్‌లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీతో సంబంధం ఉన్న 108 మంది మావోయిస్టులు హింసమార్గాన్ని విడిచిపెట్టి లొంగిపోయారు.ఇది నక్సలైట్ సంస్థకు పెద్ద దెబ్బ అని అధికారులు అన్నారు .లొంగిపోయిన వారిలో 44 మంది మహిళా మావోయిస్టులు, 64 మంది పురుషులు ఉన్నారు. వారందరికీ మొత్తం రూ. 3 కోట్ల 29 లక్షల రివార్డు ప్రకటించారు.వివిధ జిల్లాలకు చెందిన ఈ నక్సలైట్లలో బీజాపూర్ నుండి 37 మంది, దంతేవాడ నుండి 30 మంది, సుక్మా నుండి 18 మంది, బస్తర్ నుండి 16 మంది, నారాయణపూర్ నుండి నలుగురు , కాంకేర్ నుండి ముగ్గురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర డీజీపీ అరుణ్ దేవ్ గౌతమ్, అదనపు డీజీపీ (నక్సల్ ఆపరేషన్స్) వివేకానంద్, అదనపు డీజీపీ బి ఎస్ ఎఫ్ సివాంగ్ నామ్‌గ్యాల్, బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ పి., సి ఆర్ పీ ఎఫ్ ఐజీ షాలీన్, ఛత్తీస్‌గఢ్ సాయుధ దళాల ఐజీ బి.ఎస్.ధ్రువ్ బస్తర్ విభాగంలోని ఏడు జిల్లాల ఎస్పీలు, కేంద్ర భద్రతా దళాలు జిల్లా పరిపాలన ఉన్నతాధికారులు సమక్షంలో లొంగుబాటు జరిగింది.బస్తర్ డివిజన్ ప్రధాన కార్యాలయం జగదల్‌పూర్‌లోని శౌర్య భవన్ పోలీస్ కోఆర్డినేషన్ సెంటర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో డీజీపీ అరుణ్ దేవ్ గౌతమ్ ఈ సమాచారాన్ని అందించారు.

**101 మారణాయుధాలు స్వాధీనం:**



పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, లొంగిపోయిన మావోయిస్టులు ఇతర నిఘా వర్గాల నుండి అందిన సమాచారం ఆధారంగా, భద్రతా దళాలు వివిధ ప్రదేశాలలో ఆపరేషన్లు నిర్వహించాయి. వివిధ ప్రదేశాల నుండి ఏకె –47లు, ఇన్సాస్ రైఫిల్స్, ఎల్ ఏం జిలు , బి జి ఎల్ లు సహా మొత్తం 101 ప్రాణాంతక ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. నక్సల్ వ్యతిరేక ప్రచారంలో ఇది ఒక ప్రధాన విజయంగా పరిగణించబడుతుంది అని అధికారులు అన్నారు .3.61 కోట్ల నగదు, 1 కిలో బంగారం కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్ సమయంలో భద్రతా దళాలు మావోయిస్టుల డంప్ నుండి పెద్ద మొత్తంలో నగదు బంగారాన్ని స్వాధీనం చేసుకున్నాయి. ఒకే ప్రదేశం నుండి మూడు కోట్ల అరవై ఐదు లక్షల రూపాయల నగదు , సుమారు 1 కిలో బంగారం, దీని విలువ ఒక కోటి అరవైనాలుగు లక్షల రూపాయలు ఉంటుందని అంచనా వేశారు . లొంగిపోయిన వారిలో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీకి చెందిన అనేక మంది సీనియర్ కేడర్లు ఉన్నారు, వీరిలో పశ్చిమ బస్తర్ డివిజన్‌కు చెందిన రాహుల్ తెలం, పాండ్రు కోవాసి, జిత్రు ఓయం, తూర్పు బస్తర్ డివిజన్ కమిటీకి చెందిన డి వి సి ఏం రామ్‌ధర్ అలియాస్ బిరు, ఉత్తర బస్తర్ డివిజన్‌కు చెందిన డి వి సి ఏం మల్లేష్, పీ ఎల్ జి ఏ బెటాలియన్ ఒకటికి చెందిన సి పీ సి కమాండర్ ముచాకి , ఆంధ్ర–ఒడిశా సరిహద్దుకు చెందిన డి వి సి ఏం కోసా మాండవి ఉన్నారు.

**26 నెలల్లో 2714 మంది మావోయిస్టుల లొంగుబాటు :**

పోలీసు అధికారుల ప్రకారం, "పూనా మార్గెం – పునరావాసం ద్వారా పునరుజ్జీవనం" ప్రచారం మంచి ఫలితాలను చూపుతోంది అని ఈ చొరవ ద్వారా ప్రభావితమై, ఛత్తీస్‌గఢ్‌లోని మొత్తం 2,714 మంది మావోయిస్టు కార్యకర్తలు గత 26 నెలల్లో హింసను విడిచిపెట్టి జనజీవన స్రవంతిలోకి తిరిగి వచ్చారు అని అన్నారు .

**బస్తర్‌లో 2,600 మందికి పైగా నక్సలైట్లు లొంగుబాటు :**

బస్తర్ డివిజన్‌లో జనవరి 1, 2024 నుండి మార్చి 9, 2026 వరకు మొత్తం 2625 మంది మావోయిస్టు కార్యకర్తలు లొంగిపోయి సాధారణ జీవన విధానాన్ని స్వీకరించారు అని అధికారులు అన్నారు.
బస్తర్ రేంజ్ ఐజీ మాట్లాడుతూ: ఈ సందర్భంగా బస్తర్ రేంజ్ ఐజీ పీ సుందర్ రాజ్ మాట్లాడుతూ "పూనా మార్గం – పునరావాసం ద్వారా పునర్జీవనం" కార్యక్రమం ద్వారా హింస మార్గాన్ని విడిచిన యువతకు పునర్వాసం, భద్రత గౌరవప్రదమైన జీవితం కల్పిస్తున్నామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ నక్సల్ లొంగుబాటు పునరావాసం విధానం ప్రకారం లొంగుబాటు చేసిన కేడర్లకు ఆర్థిక సహాయం,నైపుణ్యాభివృద్ధి శిక్షణ,గృహ వసతి,విద్య,ఉపాధి అవకాశాలు అందించబడతాయి అని జిల్లా పోలీసులు వారికి నిరంతరం సహాయం అందిస్తారు అని అన్నారు . ఈ సామూహిక లొంగుబాటు వల్ల మావోయిస్టు సంస్థకు వాటి కార్యకలాపాలకు తీవ్రమైన దెబ్బ తగిలింది అని అలాగే ప్రాంతంలో భద్రతా వాతావరణం మరింత బలపడుతుంది అని అన్నారు .చివరగా బస్తర్ రేంజ్ ఐజీ శ్రీ సుందర్‌రాజ్ పి. మిగిలిన మావోయిస్టు కేడర్లకు విజ్ఞప్తి చేస్తూ హింసను విడిచి ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతి లోకి రావాలని కోరారు. ప్రభుత్వం వారికి భద్రమైన, గౌరవప్రదమైన, ఉజ్వల భవిష్యత్తుకు పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపారు.

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సందర్శించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్





**చంద్రుగొండ ,మార్చి 11 ,ప్రజా జ్యోతి.** అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామ పంచాయతీ, బెండాలపాడు గ్రామంలో ప్రజా 'పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజులు కార్యాచరణలో భాగంగా బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ , స్థానిక సర్పంచ్ బొర్రా లలిత ,ఉప సర్పంచ్ బానోవత్ బాలు వార్డు సభ్యులు, పలు శాఖల ప్రభుత్వ అధికారులతో కలిసి ముందుగా స్వచ్ఛమైన మంచినీటి ప్రయోజనాల గురించి డెమో ప్రదర్శనలో చూసి గ్రామస్తులకు వివరించారు. అనంతరం ప్రాథమికోన్నత పాఠశాల తరగతి విద్యార్థుల వద్దకు వెళ్ళి విద్యార్థుల విద్య అభ్యసనను పరీక్షించి, మధ్యాహ్న భోజనం సక్రమంగా సమయానికి అదుంతుందా మెనూ ప్రకారంగా పెడుతున్నారా, యూనిఫాం అందరికి ఉందా, టాయిలెట్లు శుభ్రంగా ఉన్నాయా, విద్యార్థుల హాజరు శాతం, మరియు మధ్యాహ్న భోజనం వంట గదిలోకి వెళ్ళి వంట సామాగ్రిని సందర్శించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారంగా పెట్టాలన్నారు. అనంతరం గ్రామంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సందర్శించి, వాటి ప్రజా ప్రయోజనాల, ఉపయోగాలు గురించి తెలుసుకున్నారు. అలాగే పురోగతిలో ఉన్న పనులను నేరుగా వెళ్ళి సందర్శించి సంబంధిత అధికారులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. అలాగే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పై, ఎప్పటికప్పుడు స్థానిక సర్పంచ్, అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ ఎంపిడిఓ అశోక్ , తహశీల్దార్ సంధ్యారాణి , పంచాయతీ రాజ్ , RWS శాఖ అధికారులు, ups పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్, ఇతర శాఖల అధికారులు, జిల్లా అధికారులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశ కమిటీ సభ్యుడు బొర్రా సురేష్, సేవదల్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షీ,జిల్లా నాయకుడు భోజ్యనాయక్, వీసం రాములు, కారం వెంకటేశ్వర్లు, మల్లం కృష్ణయ్య, సైదులు, రాజేష్, శ్రీను, రాము, లక్ష్మణ్, వీరభద్రం, మల్లేష్, నాగభూషణం, ఏసుమణి, రమణ, స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ప్రాధాన్యం

- ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉచిత హెల్త్ క్యాంపు ప్రారంభించిన ఎమ్మెల్యే జారె





**దమ్మపేట, మార్చి.11(ప్రజాజ్యోతి):** ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా దమ్మపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఉచిత హెల్త్ క్యాంపును ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నదన్నారు.ఈ శిబిరాల ద్వారా ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వ్యాధులను ముందుగానే గుర్తించి అవసరమైన మందులు అందించడంతో పాటు తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్నవారిని మెరుగైన చికిత్స కోసం పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నామని తెలిపారు. గర్భిణీలు, చిన్నపిల్లలు, వృద్ధుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తూ వారికి తగిన వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. ప్రజలు ఈ ఉచిత హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా వైద్యులు సమయానికి అందుబాటులో లేకపోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ పగడాల రమాదేవి, ఉపసర్పంచ్ ఆంగోత్ శ్రీనివాసరావు, మందలపల్లి సర్పంచ్ గుజ్జుల శ్రీనివాసరావు, కక్కిరాల రమేష్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్నశెట్టి చిట్టిబాబు, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం

- విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను అందజేసిన కాంగ్రెస్ నాయకురాలు కోరం ఉమా



**టేకులపల్లి,మార్చి11,ప్రజాజ్యోతి:** మండలంలోని ప్రెగల్లపాడు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో బుధవారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ కోయగూడెం మాజీ సర్పంచ్ కోరం ఉమా,ప్రెగల్లపాడు సర్పంచ్ కోరం హనుమంతు పాల్గొని పదో తరగతి విద్యార్థులకు ఫ్యాడులు, పెన్నులు, పెన్సిల్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కోరం ఉమా మాట్లాడుతూ ఈనెల 14 వ తారీఖు నుండి మొదలయ్యే 10 వ తరగతి ఫైనల్ పరీక్షలు రాయబోయే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కిషన్,సుఖ్య, జింకల రాజు, దంతోజు నవీన్,కోటి, ప్రశాంత్,మోహన్, రమేష్,సుధీప్ తదితరులు పాల్గొన్నారు.

## మీడియా తో ఏరియా జీఎం ఆత్మీయ సమ్మేళనం

- విలేకరుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చిన జీఎం



**కొత్తగూడెం సింగరేణి, మార్చి 11 – ప్రజాజ్యోతి:** సింగరేణి కొత్తగూడెం ఏరి యా జీఎం షాలేం రాజు బుధవారం జీఎం కార్యాలయంలో మీడియాతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విలేకరులు అడిగిన ప్రశ్నలకు జీఎం సమాధానం ఇచ్చా రు. పలు అంశాలపై సింగరేణి అధికారులు వారి డిజిగ్నేషన్ పేర్లతో విలేకరులకు పరిచయమయ్యారు. అదే విదం గా యూనియన్ నాయకులు ఐఎన్టీయూసీ రజాక్, ఏఐటీయూసి నుంచి గట్టయ్య లు కూడా విలేకరులకు పరిచయం అయ్యారు. అధికారులకి విలేకరులకు మధ్య సమన్వయం ఉండాలని అధికారుల అభిప్రాయపడ్డారు. జీఎం విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఓసి, మైన్ల పరిస్థితి, పర్మిషన్ అన్ని అంశాలపై వారు ఓపిక సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు. వారి అభిప్రాయాన్ని విలేకరులతో వ్యక్తపరిచారు. ప్రస్తుతం కొత్త గనులు, కొత్తగా ప్రారంభించిన వీకేసీఎం గురించి, కార్మికుల సమస్యలు, వాటి పరిస్కారం, క్వార్టర్స్ గురిం చి, కార్మిక ప్రాంతంలో అంతంలో చేపడుతున్న అభివృద్ధి గురించి చర్చించారు.

## జూనియర్ కాలేజ్ బాయ్స్ హాస్టల్‌లో ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ



**దమ్మపేట, మార్చి.11(ప్రజాజ్యోతి ):** దమ్మపేటలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ బాయ్స్ హాస్టల్‌లో బుధవారం ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తనిఖీ సందర్భంగా హాస్టల్‌లోని విద్యార్థుల హాజరు వివరాలు, బోధన విధానం, హాస్టల్ నిర్వహణ, మౌలిక వసతులపై అధికారులు సమగ్రంగా పరిశీలించారు. అలాగే లైబ్రరీ, సైన్స్ ల్యాబ్‌ను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఆహార నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం వంటగది, బాత్రూమ్‌లను తనిఖీ చేసి పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు.హాస్టల్‌లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తూ వారి విద్యాభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో హాస్టల్ సిబ్బందికి సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మందలపల్లి సర్పంచ్, గ్రామ సెక్రటరీ కూడా పాల్గొన్నారు.

## ట్రంచ్ పనులను ఆపేది లేదు... రిజర్వ్ ఫారెస్ట్ ను నరకడం నేరమే

- ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని
- పోడు రైతుల పక్షాన ఎమ్మెల్యే తో మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు

**పినపాక,మార్చి 11(ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం బోటుగూడెం గ్రామపంచాయతీ బందగిరి నగరంలో పోడు భూముల వివాదం మరోసారి ఉద్రిక్తతకు దారితీసింది. ఈ భూమిని నమ్ముకొని సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నామని గిరిజన రైతులు చెబుతుండగా, అటవీ భూమిని నరికి పోడు వ్యవసాయం చేయడం చట్టవిరుద్ధమని అటవీశాఖ అధికారులు స్పష్టం చేశారు.అటవీశాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు 15 హెక్టార్ల పరిధిలో ట్రంచ్ పనులు చేపట్టినట్లు చెప్పారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అశ్వాపురం, మణుగూరు అటవీశాఖ సిబ్బందితో కలిసి ఈ పనులను కొనసాగిస్తున్నామని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తెలిపారు.ఈ విషయం తెలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు సాంబశివరావు, గంగిరెడ్డి వెంకటరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నిట్ట వెంకటేశ్వర్లు, బోడ రమేష్, ఉపసర్పంచులు సందీప్, రాజేష్,అచ్చా నవీన్, రామ్ మోహన్, తో పాటు పలువురు సంఘటనా స్థలానికి చేరుకుని పోడు రైతులతో కలిసి అటవీశాఖ అధికారులతో మాట్లాడారు. పోడు భూములపై సాగు చేస్తున్న గిరిజన రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు సమాచారం అందించారు. స్పందించిన ఎమ్మెల్యే పూర్తి వివరాలు తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు.

## హోటళ్లపై సివిల్ సప్లై అధికారుల దాడులు

- అక్రమంగా వాడుతున్న డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల స్వాధీనం



**కొత్తగూడెం, మార్చి 11 ( ప్రజాజ్యోతి ):** కొత్తగూడెం పట్టణ పరిధిలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లలో గృహ వినియోగానికి కేటాయించిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను అక్రమంగా ఉపయోగిస్తున్నట్లు సివిల్ సప్లై అధికారుల తనిఖీల్లో వెలుగులోకి వచ్చింది. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సివిల్ సప్లై అధికారుల ఆదేశాల మేరకు పట్టణంలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమర్షియల్ సిలిండర్ల స్థానంలో డొమెస్టిక్ సిలిండర్లు వినియోగిస్తున్నట్లు గుర్తించారు. తనిఖీల్లో భాగంగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్, స్వప్న బార్ అండ్ రెస్టారెంట్, కన్యకా పరమేశ్వరి హోటల్, తిరుమల హోటల్, శ్రీ దుర్గా భవానీ హోటల్, రాయల్ బిర్యాని సెంటర్ వంటి వ్యాపార సంస్థల్లో గృహ వినియోగ సిలిండర్లు వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో మొత్తం 11 డొమెస్టిక్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. వాణిజ్య అవసరాల కోసం గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను ఉపయోగించడం చట్టవిరుద్ధమని హోటళ్లు, రెస్టారెంట్లు తప్పనిసరిగా కమర్షియల్ సిలిండర్లనే వినియోగించాలని అధికారులు హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పేదలకు అందని ఇసుక... అక్రమ వ్యాపారం జోరుగా

- కాంగ్రెస్ నాయకుల కనుసన్నల్లోనే ఇసుక దందా
- బీఆర్ఎస్ నేత రావులపల్లి రాంప్రసాద్ ఆరోపణ



**భద్రాచలం, మార్చి 11,ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణంలో ఇసుక వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగుతోందని, పేదలకు ఇసుక అందని ద్రాక్షగా మారిందని బీఆర్ఎస్ నాయకుడు రావులపల్లి రాంప్రసాద్ ఆరోపించారు. ఒక ట్రాక్టర్ ఇసుకను రూ.5,000 నుంచి రూ.6,000 వరకు అక్రమంగా విక్రయిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.బుధవారం విలేకరులతో మాట్లాడిన ఆయన మాట్లాడుతూ భద్రాచలంలో అక్రమ ఇసుక వ్యాపారానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలే కేరాఫ్ అడ్రస్‌గా మారారని విమర్శించారు. వారి కనుసన్నల్లోనే ఇసుక వ్యాపారం సాగుతోందని అన్నారు.పట్టణంలోని అనేక ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఆ పనులకు ఇసుక ఎలా అందుతోంది కానీ సాధారణ ప్రజలకు మాత్రం ఇసుక ఎందుకు అందుబాటులోకి రావడం లేదని ప్రశ్నించారు. అభివృద్ధి పనుల పేరుతో తెచ్చే ఇసుకను బహిరంగంగా ప్రజలకు అధిక ధరలకు అమ్ముతున్నారని ఆరోపించారు.కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంట్రాక్టర్లుగా మారి ఈ వ్యవహారాన్ని నడిపిస్తున్నారని ఆయన విమర్శించారు. అలాగే కొంతమంది ఇసుక ట్రాక్టర్ యజమానులు సిండికేట్‌గా ఏర్పడి అక్రమంగా ఇసుక వ్యాపారం చేస్తూ ముడుపులు ఇచ్చి వ్యవహారం కొనసాగిస్తున్నారనే విషయం బహిరంగంగా చర్చ జరుగుతోందని తెలిపారు.

## న్యాయవాదుల సంఘం ఎన్నికల్లో ముగిసిన నామినేషన్ల ప్రక్రియ




**కొత్తగూడెం, మార్చి 11( ప్రజా జ్యోతి ) :** కొత్తగూడెం న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక కోసం ఈ నెల 26 నా జరగనున్న బార్ అసోసియేషన్ ఎన్నికల్లో నామినేషన్లల పర్వం నేటితో ముగిసింది. మొత్తం పది పోస్టులకు నాలుగు పోస్టులు మహిళలకు రీజర్వ్ కాగా ఆరు పోస్టులు జనరల్ క్యాయటగిరి లో ఉంటాయని మొత్తం పది పోస్టులకు 52 నామినేషన్లు దాఖలు అయ్యాయని ఎన్నికల ప్రధాన అధికారి పలివేల గణేష్ బాబు తెలిపారు. రేపు స్క్రూట్నీ ఉంటుందని అనంతరం నామినేషన్లు ఉపసంహరణ కు 16 మార్చి సాయం త్రం 5 గంటలకు వరకు గడువు ఉన్నట్లు గణేష్ బాబు తెలిపారు. ఉపసంహరణ అనంతరం పోటి చేయు అభ్యర్థుల ఫైనల్ లిస్ట్ విడుదల ఉంటుందని గణేష్ బాబు తెలిపారు. పోలింగ్ ఈ నెల 26 వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4.30 వరకు ఉంటుందని ఎన్నికల ప్రధాన అధికారి పలివేల గణేష్ బాబు తెలిపారు. ఈ ఎన్నికలకు సహాయ ఎన్నికల అధికారులు గా అరికల కరుణాకర్, పిల్లి వేణువాసరావు భాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ప్రస్తుత బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యానారాయణ ప్యానల్ కు కిరణ్ ముదల్కర్ ప్యానల్ కు ప్రధాన పోటీ ఉండే ఆవకాశం ఉన్నదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## 14 సం. వయసున్న ప్రతి ఒక్కరూ టీకా వేయించుకోండి

- గర్భాశయ క్యాన్సర్ ను నివారించడానికి హెచ్ పి వి టీకాలు.. డాక్టర్ రాందాస్ వైద్యాధికారి... వినాయక పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



**అశ్వారావుపేట, మార్చి 11, ప్రజా జ్యోతి :** 14 సంవత్సరాల వయసులో ప్రతి ఒక్కరు హెచ్ పి వి టీకా వేయించుకోవాలని భవిష్యత్తులో గర్భాసయ్య క్యాన్సర్ ను నివారించడానికి ఈ టీకా అద్భుతంగా పనిచేస్తుందని వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాందాస్ అన్నారు ప్రజా పాలన 99 రోజులలో ప్రగతి ప్రణాళికలో భాగంగా మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో హెచ్ పి వి వ్యాక్సిన్ పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులతో డాక్టర్ రాందాస్ మాట్లాడు తూ బాలికలకు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ రాకుండా ఈ హెచ్ పి వి వ్యాక్సిన్ నిరోధిస్తుందని ప్రతి ఒక్కరూ అవగాహనతో వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. దీని ఖరీదు కూడా వేలల్లో ఉంటుందని ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- భద్రాచలం పట్టణంలో ఐదు పరీక్ష కేంద్రాలు – ఎంఈవో తోటమల్ల రమ



**భద్రాచలం, మార్చి 11,ప్రజాజ్యోతి :** ఈ నెల 14 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు భద్రాచలం పట్టణంలో అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చే సినట్లు మండల విద్యాశాఖ అధికారిణి (ఎంఈవో) తోటమల్ల రమ తెలిపారు.బుధవారం ఆమె మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలోని ఐదు పరీక్ష కేం ద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ పరీక్షలకు మొత్తం 1,120 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు.విద్యార్థులను ఉదయం 8.30 గంటల నుంచి పరీక్ష కేం ద్రాల లోపలికి అనుమతిస్తామని తెలిపారు. ఎండాకాలం దృష్ట్యా విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంఈవో సూచించారు.

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రజా ప్రతినిధుల శిక్షణ కార్యక్రమం విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం కలెక్టరేట్: మార్చే 11: ప్రజా జ్యోతి**

ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 12న కొత్తగూడెంలో సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లకు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడంలో ప్రజా ప్రతినిధుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు . నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు సహా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన ఉండాల్సిన అవసరం ఉందన్నారు, కావున ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రజలకు లబ్ధి చేకూర్చే వివిధ పథకాలు, వాటి అమలు విధానం, లబ్ధిదారులు వాటిని ఎలా పొందగలరు వంటి అంశాలపై సమగ్రంగా వివరించాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రజా ప్రతినిధుల పాత్రపై స్పష్టమైన అవగాహన కల్పించడంతో పాటు 99 రోజుల ప్రజా పాలన కార్యాచరణ ప్రణాళికపై కూడా పూర్తి వివరాలు తెలియజేయాలని సూచించారు.ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అమలు చేస్తున్న 10 ప్రధాన అంశాలు, వాటి ప్రాధాన్యతను ప్రజా ప్రతినిధులకు వివరించాలని తెలిపారు. మహిళలు, పిల్లల సంరక్షణకు సంబంధించిన చట్టాలు, హెల్ప్ లైన్ నంబర్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, ఉచిత విద్యుత్ సదుపాయం,మహాలక్ష్మి పథకం,అలాగే విద్య, వైద్య శాఖల ద్వారా అమలు చేస్తున్న నూతన విధానాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. గ్రామాల వారీగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఎంతమంది లబ్ధిదారులు ప్రయోజనం పొందుతున్నారో సంబంధిత వివరాలు కూడా అందించాలని సూచించారు.శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమానికి తగిన సౌండ్ సిస్టమ్, ఎల్‌ఈడి స్క్రీన్‌లు, భోజనం, అల్పాహారం, స్నాక్స్ తదితర ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చూడాలని అన్నారు, వైద్య శాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని, కార్యక్రమానికి హాజరయ్యే ప్రజా ప్రతినిధుల కోసం ప్రత్యేక రిజిస్ట్రేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి వారికి ఐడి కార్డులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## శ్రీరామనవమి నాటికి భద్రాచలంలో గిరి మార్ట్ ప్రారంభం

- గిరిజనుల ఆర్గానిక్ ఉత్పత్తులు, నిత్యావసర సరుకులు ఒకేచోట
- ఐటిడిఏ ఏపీఓ డేవిడ్ రాజ్





**భద్రాద్రి కొత్తగూడెం , మార్చి 11,ప్రజాజ్యోతి :** ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు భద్రాచలం పట్టణంలో త్వరలో ప్రారంభించనున్న గిరి మార్ట్‌లో గిరిజన గ్రామాల్లో సహజంగా లభించే ఆర్గానిక్ నిత్యావసర సరుకులను మాత్రమే వినియోగదారులకు అందించేందుకు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్ తెలిపారు.బుధవారం ఐటిడీఏ సమావేశ మందిరంలో గిరి మార్ట్‌లో సాంప్రదాయ గిరిజన ఉత్పత్తుల సేకరణ, విక్రయాలకు సంబంధించిన కార్యాచరణపై యూనిట్ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీరామనవమికి ముందుగానే గిరి మార్ట్‌ను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.గిరి మార్ట్‌లో నిత్యావసర సరుకులు, ఇంటికి అవసరమయ్యే పలు రకాల సామాన్లను ఒకేచోట అందుబాటులో ఉంచి వినియోగదారులకు సరసమైన ధరల్లో విక్రయించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఎస్‌హెచ్‌జీ మహిళలు మరియు గిరిజనుల చిన్నతరహా పరిశ్రమల ద్వారా తయారయ్యే నాణ్యమైన తినుబండారాలు, తృణధాన్యాలు, కిరాణా సామాన్లు, స్వీట్లు, నూనెలు, పచ్చళ్లు, సబ్బులు, షాంపూలు, హ్యాండీక్రాఫ్ట్ వస్తువులు, జ్యూట్ బ్యాగులు, పూజా సామాగ్రి, వెదురు బుట్టలు, రాగి చెంబులు, ఫినాయిల్, పేపర్ ప్లేట్లు, గ్లాసులు, టిష్యూ పేపర్లు వంటి వస్తువులు అందుబాటులో ఉంచుతామని చెప్పారు.అలాగే అన్ని రకాల బియ్యం, పప్పులు, ఇప్ప పూలు, కరక్కాయలు, మసాలా దినుసులు, పౌడర్లు, జనరల్ మరియు స్టేషనరీ సామాన్లు కూడా గిరి మార్ట్‌లో లభించేలా ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు.త్వరలో ప్రారంభించబోయే గిరి మార్ట్ గురించి ప్రజలకు తెలియజేసేలా ఐటిడీఏ కార్యాలయంలోని సంబంధిత అధికారులు, సిబ్బంది విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎంజీసీసీ సమ్మయ్య, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏపీఓ పవర్ వేణు, పివిటిజి అధికారి గన్యా, డిటిఆర్‌ఓఎఫ్ఆర్ లక్ష్మీనారాయణ, డీఎస్ఓ ప్రభాకర్ రావు, ఏసీఎంఓ రమేష్, జేడీఎం హరికృష్ణ, జీసీడీఓ అలివేలు మంగతాయారు, మేనేజర్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

- కన్నులవిందుగా శ్రీ వాణివిద్యానికేతన్ వార్షికోత్సవ వేడుక






**చర్ల, మార్చ్ 11:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం స్థానికంగా ఉన్న శ్రీ వాణీ విద్యానికేతన్ స్కూల్ లో 31వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంని శ్రీ వాణి విద్యా నికేతన్ కరస్పాండెంట్ మైనేని పద్మజ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిధులుగా మండల విద్యాశాఖ అధికారి రమణ , బి వి ఎస్ ఎల్ నరసింహరావు ,చర్లసి ఐ రాజు వర్మ ,ఎస్ ఐ నర్సి రెడ్డి ,ఎస్ ఐ కేశవ్ ,బి ఆర్ ఎస్ కన్వీనర్ దొడ్డి తాతారావు పాల్గొనగా వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఘనంగా స్వాగతించారు.ఈ సందర్భంగా చర్ల సి ఐ రాజు వర్మ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని విద్యతోనే ఉజ్వల భవిష్యత్తని క్రమశిక్షణ లేని విద్య చుక్కాని లేని నావ వంటిదని విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను నేర్పించే బాధ్యత ఉపాధ్యాయులదే అని అన్నారు. విద్యార్థులందరూ పట్టుదలతో తాము ఏమీ సాధించాలనుకున్నారో వాటిని కష్టపడి సాధించుకోవాలని తల్లిదండ్రులు వారి ప్రతిభని గుర్తించి ప్రోత్సహించాలని ఇతరులతో పోల్చవద్దని వారు ఉన్నత శిఖరాలు అందుకునేలాగా తల్లిదండ్రుల కృషి కూడా ఎంతో అవసరమని అన్నారు. చర్ల మండలం నుంచి విద్యార్థులు సివిల్స్ లో ర్యాంకు సాధించాలనేది తన ఆకాంక్ష అని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ విద్య తోనే భవిష్యత్తు బంగారుమయం అవుతుందని విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదువుకొని శ్రీ వాణి విద్యా నికేతన్ కి ,తల్లిదండ్రులకు ,చర్ల మండలానికి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చేలాగా కృషి చేయాలని అందుకు చిన్నప్పుడు నుండి ప్రణాళికను సిద్ధం చేసుకుని శ్రద్ధగా చదువుకోవాలని అన్నారు .ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పాటలు, ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. విద్య, క్రీడలు ఇతర పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమణ, ప్రముఖ విద్యావార్త బివిఎస్ఎల్ నరసింహారావు, బిఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, చర్ల సిఐ రాజు వర్మ, ఎస్సై నర్సిరెడ్డి ,ఎస్సై కేశవ్, మేమున్నాం కమిటీ అధ్యక్షుడు నీలి ప్రకాష్ ,విస్సా నాగభూషణం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.